# తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్



## విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న
తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో
పనిచేయుటకు జిల్లా బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
9493669669, 9391230209



వరంగల్ సంపుటి : 2 సంచిక : 166 శుక్రవారం 19 - 07 - 2024 పేజిలు : 08 వెల : 5


# రుణమాఫీ నిధులు విడుదల



సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,జూలై18తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణ రైతులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారమే రైతు రుణమాఫీని విడుదల చేశారు. గురువారం తెలంగాణ సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. లక్ష రూపాయల వరకు రుణాలను మాఫీ చేసినట్లు ప్రకటించారు. సుమారు పదకొండున్నర లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.7వేల కోట్లు జమ చేసినట్లు వివరించారు. నిధులు విడుదల కావడంతో రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారులు రైతువేదికల వద్ద సంబురాలు చేసుకుంటున్నారు. ఈ నెలాఖరుకు లక్షన్నర రూపాయలు, ఆగస్టు 15 నాటికి 2 లక్షల వరకు రుణాబకాయిలను రైతుల తరపున ప్రభుత్వం బ్యాంకులకు చెల్లించేలా ప్రణాళిక చేసింది.రైతు రుణమాఫీకి రూ. 31 వేల కోట్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. రుణమాఫీ నిధులను వేరే అప్పులకు జమ చేయవద్దని ఇప్పటికే బ్యాంకర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. భూమికి సంబంధించిన పట్టాదారు పాస్‌పుస్తకంపై రుణం ఉన్న ప్రతి రైతు కుటుంబానికీ రూ.2 లక్షల రుణమాఫీ పథకం వర్తిస్తుందని చెప్పారు. కేవలం కుటుంబాన్ని నిర్ధారించేందుకు మాత్రమే రేషన్ కార్డును పరిగణనలోకి తీసుకుంటామని, రేషన్ కార్డులు లేనంత మాత్రాన ఆ రైతులకు అన్యాయం జరగనివ్వబోమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. కాగా.. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఫేస్ -1 కింద 18న రైతులకు లక్ష వరకు రుణమాఫీ చేస్తుండటంతో ఘనంగా సంబరాలు చేసుకుంటున్నారు. బ్యాంకుల్లో రుణమాఫీ నగదు జమ చేయడంతో మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు లబ్ధిదారులతో కలిసి సంబరాలు చేసుకుంటున్నారు.రైతు కుటుంబాన్ని గుర్తించడానికి ఆహార భద్రతాకార్డు వివరాలు ప్రామాణికంగా రుణమాఫీ ఉంటుందని ప్రభుత్వం మార్గదర్శకాల్లో పేర్కొంది. రాష్ట్రంలో ఉన్న షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, జిల్లా సహకారం కేంద్ర బ్యాంకుల నుంచి రైతులు తీసుకున్న పంట రుణాలకు ఈ పథకం వర్తించనుంది. పథకం అమలు కోసం ప్రతి బ్యాంకులో ఒక నోడల్ అధికారిని నియమించగా, ఆ అధికారి నేషనల్ ఇన్‌ఫర్మేటిక్ సెంటర్‌కు సమన్వ యకర్తగా వ్యహరించనున్నారు. డిసెంబరు 12, 2023 నాటికి రైతుకు ఉన్న రుణం, లేక రెండు లక్షల వరకు ఏది తక్కువైతే దాన్ని పొందేందుకు రైతులు అర్హులు.

2 లో

# కుక్కల దాడి ఘటనపై హైకోర్టు ఆగ్రహం



- చిన్నారులపై దాడులను నియంత్రించాలని ఆదేశం
- షెల్టర్ హోమ్‌లకు తరలించే ఆలోచన చేయాలని సూచన
- చిన్న పిల్లలను రక్షించే మార్గాలు అన్వేషించాలని ఆదేశం

హైదరాబాద్,జూలై18తెలంగాణ ముచ్చట్లు : చిన్నారులపై వీధి కుక్కల దాడిపై హైకోర్టు మరోసారి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. చిన్నారులపై కుక్కల దాడిని ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. వీధి కుక్కల బారి నుంచి పిల్లలను రక్షించేందుకు పరిష్కార మార్గాలను అన్వేషించాలని కోర్టు ఆదేశించింది. వచ్చే వాయిదాకు పరిష్కార మార్గాలతోరావాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.జీహెచ్ఎంసీ పరిధిలో 3లక్షల 80 వేల వీధికుక్కలు ఉన్నట్లు ప్రభుత్వం పేర్కొంది. వాటిని సంరక్షణ కేంద్రాలకు తరలించడం సాధ్యం కాదని తెలిపింది. రహదారులపై వ్యర్థాల వల్లే కుక్కల స్వైరవిహారం ఎక్కువైందని కోర్టు పేర్కొంది. వ్యర్థాలను నిర్మూలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను వచ్చే వారానికి కోర్టు వాయిదా వేసింది. కుక్కల దాడిలో చిన్నారి మృతి చెందిన ఘటనపై గురువారం

2 లో

# డీఎస్సీ వాయిదాపై హైకోర్టులో విచారణ




హైదరాబాద్,జూలై18తెలంగాణ ముచ్చట్లు : డీఎస్సీ వాయిదాపై హైకోర్టులో విచారణ జరిగింది. పదిమంది నిరుద్యోగులు పిటిషన్ దాఖలు చేశారు. నిరుద్యోగుల తరపున సీనియర్ అడ్వకేట్ రవిచందర్ వాదించారు. నోటిఫికేషన్‌కు.. పరీక్షకు మధ్య 4 నెలల సమయం మాత్రమే ఇచ్చారన్నారు. ఈ నాలుగు నెలల వ్యవధిలో పరీక్షను వాయిదా వేయాలని నిరుద్యోగులు అనేక ఆందోళనలు చేశారని రవిచందర్ తెలిపారు. గ్రూప్ 1

2 లో

## బ్యాంకింగ్ చరిత్రలోనే
# ఇది కనీవినీ ఎరుగని సందర్భం



హైదరాబాద్,జూలై18తెలంగాణ ముచ్చట్లు : దేశ చరిత్రలోనే మొట్ట మొదటిసారి ఒక ప్రభుత్వం రూ.2లక్షల రుణ మొత్తాన్నీ మాఫీ చేయడం మీరు అందరూ ఈ రోజు చూస్తున్నారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్ర స్థాయి బ్యాంకర్స్ సదస్సులో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు తుమ్మల కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ.. తనకు తెలిసి మీ బ్యాంకింగ్ చరిత్రలోనే ఇది కనీవినీ ఎరుగని సందర్భమని అన్నారు. మేము ఈ పథకం ప్రకటించి ఒకేసారి మాఫీ చేస్తామని చెప్పినప్పుడు చాలా మంది బ్యాంకర్లు కు కూడా నమ్మకం కుదరలేదని.. దానికి కారణం కూడా లేక పోలేదని తుమ్మల అన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వం రెండు విడతలలో చేసిన రుణమాఫీని మీరు ప్రత్యక్షంగా చూశారు కావున నమ్మలేదని తుమ్మల అన్నారు.అనేక మంది బ్యాంకర్స్ కూడా పలు సందర్భాల్లో

2 లో

## రుణమాఫీ సాహసోపేతమైన
# నిర్ణయం
- మాజీమంత్రి ఇంద్రకరణ్ రెడ్డి వెల్లడి



నిర్మల్,జూలై18తెలంగాణ ముచ్చట్లు : రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని మాజీమంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా ఋణమాఫీ నిర్ణయం తీసుకోవడం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ వరంగల్ రైతు డిక్లరేషన్ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షలు రైతు రుణమాఫీ అమలు చేస్తోందన్నారు. రైతు ఋణమాఫీ గురించి గతంలో చాలా

2 లో

## వాగులు, కొండలు దాటి
# గిరిజనులకు వైద్యం
ములుగు డీఎంహెచ్‌వో అప్పయ్యకు మంత్రి అభినందనలు



హైదరాబాద్,జూలై18తెలంగాణ ముచ్చట్లు :ములుగు జిల్లా డీఎంహెచ్‌వో అప్పయ్యను వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అభినందించారు. అప్పయ్య కొండలు ఎక్కి, వాగులు, వంకలు దాటి ఆదివాసీలకు వైద్య

2 లో

## 23 నుంచి శాసనసభ
# సమావేశాలు
జూలై 25 లేదా 26వ తేదీల్లో బడ్జెట్

హైదరాబాద్,జూలై18తెలంగాణ ముచ్చట్లు : శాసనసభ,మండలి సమావేశాలకు నోటిఫికేషన్ జారీ అయింది. ఈ నెల 23 నుంచి శాసనసభ, 24 నుంచి శాసనమండలి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. శాసనసభ సమావేశాల నేపథ్యంలో జులై 25 లేదా 26వ తేదీల్లో కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది.పది రోజుల పాటు అసెంబ్లీ నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ పది రోజుల్లో రైతు భరోసా, కొత్త ఆర్ఓఆర్ చట్టం, తెలంగాణ లోగో మార్పు, తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుతో పాటు పలు బిల్లులపై అసెంబ్లీలో చర్చించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో గత కొద్ది రోజుల నుంచి డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఆయా శాఖల అధికారులతో వరుసగా చర్చలు నిర్వహిస్తున్న సంగతి

2 లో

# రైతుబంధు నిధుల దారి మళ్లింపు
## 7వేల కోట్లు రుణమాఫీకి మళ్లించారన్న కెటిఆర్



హైదరాబాద్,జూలై18తెలంగాణ ముచ్చట్లు : రుణమాఫీ పేరిట రేవంత్ సర్కార్ మరోసారి తెలంగాణ రైతులను మోసం చేస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఈ మేరకు ఎక్స్(ట్విటర్) వేదికగా పోస్టు చేశారు. రైతుబంధు కింద జూన్ నెలలో ఇవ్వాల్సిన నిధుల నుంచే రూ.7000 కోట్లు రుణమాఫీకి దారి మళ్లించారని ఆరోపించారు. రైతుబంధు డబ్బు నుంచి కొంత మొత్తం విదిల్చి రుణమాఫీ చేస్తున్నట్లు చెబుతున్నారన్నారు. 40 లక్షల మందికి పైగా రైతులు రూ.లక్ష వరకు రుణాలు తీసుకుంటే కేవలం 11 లక్షల మందినే ఎలా ఎంపిక చేస్తారని ప్రశ్నించారు. 2014, 2018లో కేసీఆర్ సర్కార్ రుణమాఫీతో పోలిస్తే పావు వంతు రైతులకే అర్హత కల్పించారన్నారు.2014లోనే కేసీఆర్ సర్కార్ లక్షలోపు రుణాలను మాఫీ చేయడానికి రూ.16,144 కోట్లు వెచ్చించిందని.. సుమారు 35 లక్షల రైతులకు లబ్ధి చేకూర్చిందని తెలిపారు. 2018లో అదే లక్షలోపు రుణమాఫీకి రూ.19,198 కోట్లు

2 లో

# సంపాదకీయం

## అబద్ధాల ప్రచారంలో ఆరితేరారు !

పదేళ్లపాటు రాష్ట్రాన్ని అడ్డదిడ్డంగా పాలించి, అక్రమాలకు పాల్పడి, అవినీతిని మూటకట్టుకుని, రాష్ట్రాన్ని దివాళా తీయించిన కెసిఆర్ కుటుంబం ఇప్పుడు కాంగ్రెస్‌ను ఎలా పడగొట్టాలా అన్న ఆలోచనలో పడింది. ఎమ్మెల్యేలు పార్టీని వీడిపోతున్నా..కట్టడి చేసుకోలేని వారు.. మళ్లీ తమదే రాజ్యం అని విర్రవీగుతున్నారు. అవినీతిలో మునిగి తేలిన వారికి అధికారలేమి ఉక్కపోతగా మారింది.అందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై అదేపనిగా విమర్శలు ఎక్కుపెడుతోంది. నవ్విపోదురు గాక నాకేంటి అన్న చందంగా పదేపదే ప్రజలను తప్పుదోవ పట్టించేలా విమర్శలు చేస్తోంది. తమ అవినీతి బయట పడకుండా, తమ అక్రమాలు ప్రజలు గుర్తించకుండా ఎదురుదాడి మార్గాన్ని బిఆర్‌ఎస్ నేతలు ఎంచుకున్నారు. హరీష్‌రావు, కెటిఆర్, నిరంజన్ రెడ్డి, జగదీశ్ రెడ్డిలు ఇందులో ప్రధాన భాగస్వాములుగా రోజూ విమర్శలు తప్ప మరో పనిలేకుండా సాగుతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో అవినీతిని వెలుగులోకి తీసుకొస్తూనే ఉంది. రైతుబంధు కింద గుట్టలకు, వెంచర్లకు, హైవేలకు నగదును అందజేసిన ఘనత మన కెసిఆర్ ప్రభుత్వానిది. రైతుభరోసా కింద ఇప్పుడు అర్హులకే సాయాం అందించాలని సర్కార్ నిర్ణయించింది. ఇలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా అర్హులైన రైతులకే సాయం అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు రూపొందించింది. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పని చేసినా ఏదైనా పొరపాటు ఉందా లేదా అన్నది కూడా చూడకుండా భూతద్దం పెట్టి వెతికే పనిలో పడ్డారు. ఏడు నెలలకే బ్రహ్మాండం బద్దలు అయినట్లు.. తామంతా బంగారం తాపడం చేస్తే..కరగనాకినట్లుగా గగ్గోలు పెడుతున్నారు. ప్రజలు వీరికి సిగ్గులేదా అని ఈసడించుకుంటున్నారు. ఉన్న ఎమ్మెల్యేలు జారుకుంటు న్నారు. మొన్న పార్లమెంట్ ఎన్నికల్లో కర్రుకాల్చి వాతలు పెట్టారు. అయినా వారిలో మార్పు రావడం లేదు. ఇంకా ఎలాంటి వాతలు పెడితే మార్పు వస్తుందో ప్రజలు గుర్తించి, ఆపని చేయాల్సి ఉంది. దాదాపు ఏడున్నర లక్షల కోట్లు అప్పులు చేశారు. విద్యుత్ కొనుగోళ్లలో భారీ అవినీతికి పాల్పడ్డారు. అవినీతిపై విచరాణ జరక్కుండా కోర్టులకు ఎక్కారు. విచారణ జరపరాదని కోరుకున్నారు. కానీ సుప్రీం సుతిమెత్తగా మొట్టికాయలు వేసిందనే చెప్పాలి. విచారణ కమిషన్ జడ్జిని మార్చండి అని చెప్పిందే తప్ప..విచారణ ఆపమని చెప్పలేదు. దీనికి కూడా సుప్రీం తమకే అనుకూలంగా చెప్పిందని కెటిఆర్ తదితరులు జబ్బలు చర్చుకున్నారు. విద్యుత్ ఒప్పందాలపై అవినీతి జరక్కుంటే ..కెసిఆర్ మహాశయుడు ఎందుకు విచారణ ఆపమంటున్నారో చెప్పడం లేదు. అవినీతి లేకుంటే బాజాప్తా కమిషన్ ముందు తన వాదన వినిపించ వచ్చు. ప్రజలు కేవలం కెసిఆర్ కుటుంబ అహంకారంతో విసిగిపోయి కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. ఈ విషయం తెలియకుండా ప్రజలు పొరపాటు కాంగ్రెస్‌కు ఓటేశారని ప్రజలను కూడా తప్పుపడుతున్నారు. నిజానికి కాంగ్రెస్ వారు అధికారం చేపట్టే నాటికి రాష్ట్రం ఏడున్నల లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయింది. అయినా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని భరోసా ఇస్తోంది. ప్రతిపక్ష పార్టీల విమర్శలకు చెక్ పెడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నారు. మహలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం కింద ప్రతి ఇంటికి 200 యూనిట్ల కరెంట్ బిల్లును ఉచితంగా అమలు చేస్తున్నారు. గ్యాస్ సిలిండర్‌కు రూ.500లను కూడా అమలు చేస్తూ పేద ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గిస్తోంది. కానీ బిఆర్‌ఎస్ నేతలు ఆరింట ఒక్కటే అమలవుతోందని గుడ్డిగా విమర్శలు చేసి నవ్వులపాలు అవుతున్నారు. ఇక అన్నింటిని మించిన రైతు రుణమాఫీకి కూడా శ్రీకారం చుట్టింది. ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ 'రైతు రుణమాఫీ' అమలుకు శ్రీకారం చుట్టారు. ఆగస్టు 15 గడువు కంటే ముందే ఏకకాలంలో రుణమాఫీ చేసేలా సీఎం రేవంత్‌రెడ్డి కసరత్తు మొదలు పెట్టారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 90లక్షల రేషన్‌కార్డులు ఉన్నాయి. ఇందులో రుణాలు ఉన్న రైతుల ఖాతా సంఖ్య 70లక్షలే. ఇంకా దాదాపు 6.36 లక్షల మంది రైతులకు రుణాలు ఉన్నా రేషన్ కార్డులు లేవు. వారందరినీ కూడా దృష్టిలో ఉంచుకుని రుణమాఫీ చేయాలని నిర్ణయించారు. 2014 ఎన్నికల్లో తెలంగాణలోని రైతులందరికి లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని కేసీఆర్ చెప్పారు. అధికారంలోకి వచ్చాక విడతల వారీగా రూ.25వేల రూపాయలు చొప్పున లక్ష వరకు చేశారు. ఆ లబ్ధి కూడా అరకొర రైతులకే లబ్ధి చేకూరింది. కేంద్ర ప్రభుత్వం అందజేసే ఫసల్ బీమాను కూడా అహంకారపూరిత ధోరణితో కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేయలేదు. దీంతో పంట నష్టం వాటిల్లినప్పుడు ఎంతోమంది రైతులు ఆర్థికంగా చితికిపోయారు. రాష్ట్ర ప్రభుత్వమైనా ఆదుకుందా అంటే అదీ లేదు. ఏనాడూ బీఆర్‌ఎస్ నాయకులు రైతుల పొలాలను పరిశీలించిన పాపాన పోలేదు. రైతులు ఏం పంట వేయాలో తామే చెబుతామని, రైతులను ఆర్థికంగా బలోపేతం చేస్తామంటూ నష్టాల ఊబిలోకి దించారు. రబీలో పంట వేసుకోవాలా వద్దా, వేస్తే ప్రభుత్వం కొనుగోలు చేస్తుందా లేదా అన్న సంశయంతో చాలా మంది రైతులు వ్యవసాయానికి దూరం అయ్యారు. తెచ్చిన అప్పులు కట్టలేక ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. వాటిని కూడా గత ప్రభుత్వం దాచిపెట్టింది.

## స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచిన బాల్య మిత్రులు




**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామానికి చెందిన కావాలి నూనె రాములు గతవారం ఆకస్మికంగా మృతి చెందడం జరిగింది. స్నేహితుడు మృతి చెందడంతో 1996-1997 బ్యాచ్ బాల్య మిత్రులు అందరూ కలిసి స్నేహితుని కుటుంబానికి తమ వంతుగా 18000/-రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. స్నేహితుడు మనందరినీ వదిలి వెళ్లిపోవడాన్ని బాధాకరమని ఇతని కుటుంబానికి సానుభూతి తెలిపారు. తోటి స్నేహితుడు మరణించడంతో వాళ్ల కుటుంబంలో మేము ఒకరిగా ఉంటూ వాళ్లకి మనో ధైర్యం కల్పించారు. స్నేహితుని కుటుంబానికి అండగా ఉంటామని 97 బ్యాచ్ మిత్రులం భరోసా ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా బాల్య మిత్రులు మాట్లాడుతూ... సమాజంలో బంధాలు అంతరించిపోతున్న.. స్నేహబంధం ఎప్పటికీ మరువలేనిదని , ఇలాంటి సహాయక కార్యక్రమాలను స్నేహితులందరు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఖాజా హుస్సేన్, నాగభూషణ్, బాలరాజు, సురేష్, నాగన్న,మన్నెంకొండ తదితరులు పాల్గొన్నారు.

## వాగులు, కొండలు దాటి గిరిజనులకు వైద్యం

సేవలు అందించిన విధానాన్ని మీడియా ద్వారా తెలుసుకున్న మంత్రి అప్పయ్య సేవలను కొనియాడారు. ములుగు జిల్లా వాజేడు మండలంలోని అటవీ ప్రాంతంలోని పెనుగోలు గుట్టపై గిరిజనులు నివసిస్తున్నారు. వాజేడు మండల కేంద్రానికి 16 కిలోమీటర్ల దూరంలో ఉండే ఆ ప్రాంతానికి వెళ్లాలంటే కాలినడకే శరణ్యం. పైగా మూడు గుట్టలెక్కి.. మూడు వాగులు దాటాల్సిందే. అయితే ఇక్కడి ప్రజలకు వైద్యసేవలందించేందుకు ములుగు డీఎంహెచ్‌వో అప్పయ్య తన సిబ్బందితో కలిసి మంగళవారం పెనుగోలు గుట్టపైకి చేరుకున్నాడు. అక్కడున్న 10 కుటుంబాలకు చెందిన 39 మందికి దోమ తెరలను అందించడంతో పాటు వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అవసరమైన వైద్య సేవలందించారు. అక్కడి నుంచి బుధవారం మళ్లీ గుట్టలు, వాగులు దాటి కాలినడకన వాజేడుకు సాయంత్రం చేరుకున్నారు. ఓ జిల్లా స్థాయి అధికారి వైద్య సేవలందించేందుకు పెనుగోలు గ్రామానికి 32 కిలోమీటర్లు కాలినడకన వెళ్లి రావడం ఇదే తొలిసారి కావడం విశేషం. అప్పయ్యను అధికారులతో పాటు స్థానికులు అభినందించారు.

## బ్యాంకింగ్ చరిత్రలోనే ఇది కనీవినీ ఎరుగని సందర్భం

గత రెండు పర్యాయాలు అమలు చేసిన తీరుతో రుణమాఫీ వల్ల రైతులకు ప్రయోజనం చేకూరలేదన్న అభిప్రాయాన్ని కూడా వ్యక్తం చేశారన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి అమలు చేస్తున్న 2లక్షల రుణ మాఫీ వంటి బృహత్తర కార్యక్రమంలో మీరందరు కూడా భాగస్వామ్యులేనన్నారు. మా ప్రభుత్వం ఈ రుణ మాఫీ పథకాన్ని ఆగస్ట్ కల్లా పూర్తి చేయడానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. అన్న మాట ప్రకారం.. మొదటి విడతలో కుటుంబానికి లక్ష వరకూ ఉన్న పంట రుణాలన్నీ ఏకకాలంలో మాఫీ చేస్తున్నామని తుమ్మల పేర్కొన్నారు. 10,83,004 కుటుంబాలకు 6098.93 కోట్ల రూపాయలు ఈ రోజు వారి రుణఖాతాలలో జమ చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా బ్యాంకర్లు అందరికీ మా ప్రభుత్వం తరఫున ఒకటే విజప్తి చేస్తున్నట్టు తుమ్మల పేర్కొన్నారు. రైతు రుణాన్ని రెన్యువల్ చేసుకున్నట్లయితే వారికి నగదు రూపంలో ఖాతాలకు జమచేయబడిన మొత్తాన్ని చెల్లించాలని తెలిపారు. ఒకవేళ రైతు పంటరుణాన్ని బాకీ పడ్డట్లైతే వారికి ప్రభుత్వాలు విడుదల చేసిన మొత్తాన్ని రుణం కింద జమ చేసుకొని, కొత్త రుణాన్ని వెంటనే మంజూరు చేయాలని తుమ్మల సూచించారు. ప్రభుత్వం నుంచి పంట రుణమాఫీకి చెల్లించే మొత్తం రైతులకు తప్పకుండా చేరే బాధ్యత ప్రతి ఒక్క బ్యాంకు తీసుకోవాలి. ఆ విధంగా మీ శాఖలన్నింటికి అదేశాలు ఇవ్వాలని తుమ్మల సూచించారు. ప్యాక్స్‌లకి సంబంధించి డీసీసీబీలకి విడుదల చేసే మొత్తం ఒకటి లేదా రెండు రోజుల్లో సంబంధిత రైతుల ఖాతాలకు జమ చేయాల్సిందేనన్నారు. వచ్చే నెల రోజులు బ్యాంకులలో రద్దీని తట్టుకొనే విధంగా ఏర్పాట్లు చేసుకోండి. రుణాల రెన్యువల్, నగదు చెల్లింపులకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయించాలని సూచించారు. ఏ బ్యాంక్ అయినా ప్రభుత్వ ఉత్తర్వులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి రైతులను ఇబ్బందులకు గురిచేస్తే ఈ ప్రభుత్వం ఎట్టిపరిస్థితులలోనూ ఉపేక్షించబోదని తుమ్మల అన్నారు.

## కుక్కల దాడి ఘటనపై హైకోర్టు ఆగ్రహం

హైకోర్టులో విచారణ జరిగింది. జవహర్‌నగర్‌లో కుక్కల దాడిలో సంవత్సరం న్నర బాలుడు మృతిచెందిన విషయం తెలిసిందే. దీనిపై ఈరోజు హైకోర్టులో విచారణకు రాగా... వీధి కుక్కల దాడి ఘటనలను నివారించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని ప్రభుత్వాన్ని ధర్మాసనం ప్రశ్నించింది. జీహెచ్‌ఎంసీ వ్యాప్తంగా 3.79 లక్షల వీధి కుక్కలు ఉన్నాయని అడ్వకేట్ జనరల్ తెలిపారు. కుక్కల దాడి ఘటనలు నివారించేందుకు స్టేట్ లెవెల్ కమిటీలు ఏర్పాటు చేశామని ప్రభుత్వం వెల్లడించారు. హైదరాబాదులో ఆరు కేంద్రాల వద్ద కుక్కలకు స్టెరిలైజేషన్ చేస్తున్నామని హైకోర్టుకు ప్రభుత్వం తెలియ జేసింది. ఒక్కో కేంద్రం వద్ద సుమారు రోజుకు 200 కుక్కలకు స్టెరిలైజేషన్ ఉంటుందన్నారు. అయితే స్టెరిలైజేషన్ ద్వారా దాడి ఘటనలను ఎలా ఆపుతారని హైకోర్టు మరో ప్రశ్న వేసింది. షెల్టర్ హోమ్స్‌కు తరలిస్తే సమస్య పరిష్కారం అవుతుందని ఎనిమల్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. నాగపూర్‌లో దాదాపు 90 వేల కుక్కలను షెల్టర్ హోమ్‌లో పెట్టినట్టు హైకోర్టుకు అనిమల్ వెల్ఫేర్ తరపున న్యాయవాది చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీలతో అనిమల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు భేటీ అయ్యి పరిష్కారం చూపాలని ధర్మాసనం తెలిపింది. అలాగే తదుపరి విచారణను రెండు వారాలకు హైకోర్టు వాయిదా వేసింది. మరోవైపు కుక్కల దాడిలో బాలుడి మృతిపై సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను కలిచివేసిందని అన్నారు. భవిష్యత్‌లో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. పలుమార్లు ఇలాంటి సంఘటనలు జరుగుతున్నందున వీధి కుక్కల బెడదను అరికట్టడానికి అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను అప్రమత్తం చేశారు. వీధి కుక్కల బెడద ఉన్న ప్రాంతాల ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించడానికి కాల్ సెంటర్ లేదా టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసి తక్షణ చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. జీహెచ్‌ఎంసీ పరిధిలోని అన్ని అర్బన్ హెల్త్ సెంటర్లు, రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రుల్లో కుక్కలు దాడులు చేస్తే తక్షణం అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని వైద్యా రోగ్య శాఖను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.




## నాయుడు సత్యనారాయణ కు శుభాకాంక్షలు తెలియజేసిన పలువురు నేతలు

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు** :తెలంగాణ రాష్ట్ర హస్త కళల అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ గా బుధవారం నాడు హైదరాబాద్ లో హస్తకళ భవన్ లో భాధ్యతలు స్వీకరించిన నాయుడు సత్యనారాయణ ని ఖమ్మంజిల్లా కాంగ్రేసు అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేసి, పూల మొుక్కను బహుకరించారు...వీరితో పాటు అటవీ అభివృద్ధి శాఖ చైర్మన్ పోడేం వీరయ్య, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జావీద్, గీత సంఘం జిల్లా కార్యదర్శి దూసరి శ్రీరాములు పాల్గొన్నారు

## రైతుబంధు నిధుల దారి మళ్లింపు

అంచనా కాగా మొత్తం లబ్దిదారుల సంఖ్య సుమారు 37 లక్షలుగా పేర్కొన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చినట్లు రూ.2 లక్షల వరకు ఉన్న పంటరుణాలు అన్నీ వెంటనే మాఫీ చేయాలన్నారు. అర్హులైన అందరికీ రైతుబంధు విడుదల చేయాలనిడిమాండ్ చేశారు.

## 23 నుంచి శాసనసభ సమావేశాలు

తెలిసిందే. ఏయే శాఖలకు కేటాయింపులు ఎలా జరపాలనే అంశంపై అధికారులు సుదీర్ఘ కసరత్తు చేస్తున్నారు. దీనికితోడు కేంద్ర బడ్జెట్ తరవతనే బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. కేంద్రం కేటాయింపులను సరిచూసి బడ్జెట్ పెట్టే యోచనలో ఉన్నారు.

## రుణమాఫీ సాహసోపేతమైన నిర్ణయం

ఆందోళనలు జరిగినా.. ఎవ్వరూ ఇంత ధైర్యం చేయలేదని ఇంద్రకరణ్ రెడ్డి పేర్కొన్నారు. మొదటి దఫా 11లక్షల 50 వేల మంది రైతులకు లక్ష లోపు రూ.7వేల కోట్లు సాయంత్రం నాలుగు గంటలకు జమ అవుతుందని ఇంద్రకరణ్ రెడ్డి పేర్కొన్నారు. మూడు దఫాలుగా 39 లక్షల మంది రైతులకు 31 వేల కోట్లు రైతుల అకౌంట్‌లో ప్రభుత్వం వేస్తుందని అన్నారు. రేషన్ కార్డు కుటుంబ వివరాల కోసమేనని తెలిపారు.పాస్ బుక్ ద్వారా రైతులందరికీ ఋణమాఫీ జరుగుతుందని పేర్కొన్నారు. చిన్న చిన్న సమస్యలు సాధారణంగా వస్తాయని.. సమస్యలను స్థానిక అధికారులు పరిష్కరిస్తారని ఇంద్రకరణ్ రెడ్డి తెలిపారు. 40 ఏళ్లలో ఇంత గొప్ప కార్యక్రమం జరగలేదని ఇంద్రకరణ్ రెడ్డి పేర్కొన్నారు. మిగతా రాష్ట్రాలలో కూడా అమలు చేస్తే బాగుంటుందన్నారు. గ్రామాలలో పండగ వాతావరణం నెలకొందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ మూడు రోజులు సంబరాలు జరుపుకోవాలని కోరుతున్నానన్నారు. గత ప్రభుత్వం లక్ష రూపాయల కూడా అందరికీ ఇవ్వలేదన్నారు. ఇది భారత దేశంలో నే చరిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. రైతులకు రెండు లక్షల ఋణమాఫీ చేయడం రైతు బిడ్డగా గర్వంగా ఫీలవుతున్నానని ఇంద్రకరణ్ రెడ్డి పేర్కొన్నారు.

## రుణమాఫీ నిధులు విడుదల

అలాగే రెండు లక్షల మించిన రుణం ఉన్న రైతులు ఆపైన ఉన్న రుణాన్ని మొదట చెల్లించాల్సి ఉంటుందనే నిబంధన ఉండగా, ఆ తరువాతనే రుణమాఫీ పొందే వెసులుబాటు కల్పించింది.

## డీఎస్సీ వాయిదాపై హైకోర్టులో విచారణ

పరీక్షను కూడా ఇదే రీతిలో నిర్వహించి అభ్యర్థులను గందరగోళానికి గురి చేశారన్నారు.నిరుద్యోగులు ఈ నాలుగు నెలల వ్యవధిలో అనేక పరీక్షలు రాశారన్నారు. ఫిబ్రవరిలో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారని.. జూన్ 3న టెట్ పరీక్షలు నిర్వహించారన్నారు. ప్రభుత్వం తరఫున అడిషనల్ అడ్వకేర్ జనరల్ రజనీకాంత్ రెడ్డి వాదనలు వినిపించారు. పదిమంది కోసం 2.45 లక్షల మంది నిరుద్యోగులను బలి చేయలేమని పేర్కొన్నారు. టెట్ పరీక్షకు డీఎస్సీకి దాదాపు నాలుగు నెలల సమయం ఉందన్నారు. పరీక్షల కోసం లక్షల మంది నిరుద్యోగులు ప్రిపేర్ అయ్యారన్నారు. పిటిషన్ వేసిన పదిమంది డిఎస్సీ ఎగ్జామ్కు అప్లై చేశారా? అనిహై కోర్ట్ ప్రశ్నించింది. గ్రూప్ 1 తో పాటు డిఏవో పాటు డీఎస్సీ కి అప్లై చేశారని పిటిషనర్ల తరుపు న్యాయవాది వెల్లడించారు. డీఎస్సీ హాల్ టికెట్లు సబ్మిట్ చేయకపోవడంపై హైకోర్టు అభ్యంతరం తెలిపింది. పదిమంది పిటిషన్ వేసి ఒకరు కూడా డీఎస్సీ హాల్ టికెట్ ను ఎందుకు సబ్‌మిట్ చేయలేదని ప్రశ్నించింది. తదుపరి విచారణ ఆగస్టు 28కి హైకోర్టు వాయిదా వేసింది. అయితే డీఎస్సీ పరీక్షలు నేటి నుంచి ప్రారంభం అయ్యాయి. ఆగస్ట్ 5కి ముగియనున్నాయి.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU TELTEL12273



# సీసీ రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించిన మాజీ సర్పంచ్

## - అభివృద్ధి అంటేనే కాంగ్రెస్
## - నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు
## - హర్షం వ్యక్తం చేసిన కాలనీ వాసులు
## - వెల్టూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి

**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలోని న్యూ ఎస్సీ కాలనీలో సిసి రోడ్డు నిర్మాణ పనులను గురువారం మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యూ ఎస్సీ కాలనీలో 170 మీటర్ల పొడువున 8 లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ఎంతో కాలంగా ఎదురు చూస్తున్నా కాలనీవాసులకు సీసీ రోడ్డు నిర్మాణంతో సౌకర్యంగా ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది నెలలకే నిధులు మంజూరు చేసి గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. ఇందులో భాగంగానే ఈరోజు న్యూ ఎస్సీ కాలనీలో సి సి రోడ్డు వేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివృద్ధి అని పేద ప్రజలకు అండగా ఉంటుందని అన్నారు.నిధుల మంజూరు చేసిన ఎమ్మెల్యే మెగా రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చేయలేనివి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది నెలలోనే సిసి రోడ్డు నిర్మాణం పనులు చేపట్టడం పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మల్లికార్జున్, గుండెల ఆంజనేయులు, అశోక్, దేవదానం, బండి చంద్రయ్య, సుధాకర్, కొండన్న, రఘు వర్ధన్ రెడ్డి, నాగన్న (ఆటో) పట్నం పెంటన్న తదితరులు పాల్గొన్నారు.

# రాయల చంద్రశేఖర్ కు ఎంపీ రఘురాం రెడ్డి నివాళి



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నేత, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాయల చంద్రశేఖర్ గురువారం హఠాన్మరణం చెందగా..ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి నివాళులర్పించారు. రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరితో కలిసి నగరంలోని ఆ పార్టీ కార్యాలయానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి.. ఆయన సేవలను స్మరించుకున్నారు. రైతుల పక్షాన, పీడిత ప్రజల పక్షాన పోరాటాలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మానుకొండ రాధాకిశోర్, కొప్పుల చంద్రశేఖర్ రావు, దీపక్ చౌదరి, ఎండీ. ముస్తఫా, మిక్కిలినేని నరేందర్, కిషన్ రావు, పుసునూరి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాయల చంద్రశేఖర్ మృతికి మంత్రి పొంగులేటి సంతాపం

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** సీపీఐ ఎం.ఎల్ మాస్ లైన్ సీనియర్ నేత రాయల చంద్రశేఖర్ అకాల మరణం పట్ల తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రజా ఉద్యమాల కోసం నిరంతరం పోరాటం చేసిన కమ్యూనిస్ట్ గా రాయల చంద్రశేఖర్ తనదైన ముద్ర వేశారన్నారు. చంద్రశేఖర్ మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తున్నట్లు పొంగులేటి పేర్కొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థించినట్లు తెలిపారు.

## రుణమాఫీ పథకాన్ని జిల్లాలో అర్హులైన ప్రతి రైతుకు వర్తించేలా

# పటిష్ట చర్యలు తీసుకోవాలి

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ పథకాన్ని జిల్లాలో అర్హులైన ప్రతి రైతుకు వర్తించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రైతు రుణ మాఫీ పై బ్యాంకర్లు, వ్యవసాయ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన రెండు లక్షల రుణమాఫీ పథకాన్ని జిల్లాలో పటిష్ఠ అమలుకు అధికారులు అవసర మైన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు ప్రకారం ప్రతి రైతు కుటుంబానికి 2 రెండు లక్షల వరకు అసలు, వడ్డీ మాఫీ అవుతుందని అన్నారు. జిల్లాలో మొదటి విడతగా లక్ష లోపు పంట ఋణాలున్న 57,857 మంది రైతులకు రుణమాఫీ లబ్ది చేకూరుతుందన్నారు. రేషన్ కార్డు రైతు రుణమాఫీ పథకం అమలుకు తప్పనిసరి కాదని, రైతు కుటుంబాన్ని గుర్తించేందుకు ఒక ప్రామాణికంగా మాత్రమే రేషన్ కార్డును వినియోగిస్తున్నామని, భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ పథకం అమలు అవుతుందని, ఈ అంశం పట్ల రైతులలో ఉన్న సందేహాలను నివృత్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. 12, డిసెంబర్ 2018 నుంచి 9, డిసెంబర్ 2023 వరకు రైతులు నూతనంగా తీసుకున్న రుణాలు, రెన్యువల్ చేసుకున్న రుణాలు అసలు, వడ్డీ కలిపి 2 లక్షల రూపాయల వరకు ప్రతి రైతు కుటుంబానికి మాఫీ జరుగుతుందని, రైతు కుటుంబానికి రెండు లక్షల కంటే అధికంగా రుణం ఉన్నట్లయితే కుటుంబంలోని మహిళ పేరు పై రుణాలు నిబంధనల మేరకు ముందుగా మాఫీ అవుతాయని కలెక్టర్ తెలిపారు. రైతు రుణమాఫీ సొమ్ము ప్రభుత్వం జమ చేసిన వెంటనే బ్యాంకులు లోన్ ఖాతా నుంచి సంబంధిత సొమ్మును రైతుల సేవింగ్స్ ఖాతాలోకి బదలాయింపు చేయాలని కలెక్టర్ అన్నారు. వ్యవసాయ సహకార సంఘాల బ్యాంకులు, డీసిసిబీ పూల్ కు వచ్చే రుణ మాఫీ సొమ్ము సంబంధిత రైతులకు చేరేలా సహకార, వ్యవసాయ అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ తెలిపారు. రుణమాఫీ ఫిర్యాదుల పరిష్కారానికి వ్యవసాయ విస్తరణ అధికారి, మండల వ్యవసాయ అధికారి వారిగా ఫిర్యాదుల పరిష్కార కేంద్రాల ఏర్పాటు పకడ్బందీగా చేపట్టాలన్నారు. సమస్యలు ఏఇఓ, ఎంఏఓ ల స్థాయిలోనే పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. రుణమాఫీకి సంబంధించి వచ్చే ప్రతి ఫిర్యాదు జాబితా రూపొందించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. రుణమాఫీకి సంబంధించి జారీ చేసిన ఆదేశాలు క్షేత్రస్థాయి సిబ్బందికి తెలియజేసి ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా సజావుగా ప్రక్రియ జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా సహకార అధికారి ఖుర్షీద్, జిల్లా ఉద్యానవన అధికారి వెంకట రమణ, ఇంచార్జ్ ఎల్డిఎం శివకుమార్, బ్యాంకర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల రైల్వే రాయితీ పు:నరుద్ధరణపై

# రేణుకా చౌదరికి ఐ జే యు వినతి



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** జర్నలిస్టులకు గతంలో ఉన్న రైల్వే రాయితీ సౌకర్యాన్ని పున:రుద్ధరించాలని టి యు డబ్ల్యు జే ఐజేయు ఆధ్వర్యంలో గురువారం రాజ్యసభ సభ్యురాలు, కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరికి వినతి పత్రాన్ని అందజేశారు. కోవిడ్ కి ముందు దేశ వ్యాప్తంగా జర్నలిస్టుల కుటుంబ సభ్యుల కు రైల్వే ఛార్జీలో 50 శాతం రాయితీ ఉండేదని, కోవిడ్ అనంతరం ఆ సౌకర్యాన్ని కేంద్ర ప్రభుత్వం నిలిపి వేసిందని టీ యూ డబ్ల్యూ జే ఐజేయు జిల్లా నాయకులు రేణుకా చౌదరికి విన్నవించారు. త్వరలో జరిగే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ఈ విషయంపై రాజ్యసభలో మాట్లాడి కేంద్రంపై వత్తిడి తీసుకొచ్చి రైల్వేచార్జిలో జర్నలిస్టు కుటుంబ సభ్యులకి 50 శాతం రాయితీ ని పునరుద్ధరింపజేసేందుకు కేంద్రం పై వత్తిడి తీసుకురావాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే ఐజేయు జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్ రావు ,జిల్లా నాయకులు నలజాల వెంకటరావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ ,టియూడబ్ల్యుజే నగర అధ్యక్షులు మైసా పాపరావు, కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాసరావు, ఏలూరి వేణుగోపాల్,జి. నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు. సౌకర్యం పునరుద్ధరించేందుకు కేంద్ర పై ఒత్తిడి తీయగలరు కృషి చేయగలరు.





# లక్ష్య సాధనకు పట్టుదలతో కృషి చేయాలి

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** లక్ష్య సాధనకు పట్టుదలతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టర్ జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్న యువతీ, యువకులతో సమస్యలు, సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఎప్పుడు శ్రమపై దృష్టి పెట్టాలని, ఖచ్చితంగా ఫలితం వస్తుందని తెలిపారు. సిలబస్ ను అనుసరించాలని ఆయన అన్నారు. ఒకరినొకరు సహకరించుకోవాలని, తమకు తెలిసిన విషయాలు ఒకరినొకరు పంచుకోవాలని ఆయన అన్నారు. ఇంటిని, చదువును బ్యాలన్స్ చేరుకోవాలన్నారు. నిరాశ, నిస్పృహలకు లోనికావద్దని, ఆశావాహ దృక్పథంతో ముందుకు వెళ్లాలని అన్నారు. పరిస్థితులు లక్ష్య సాధనకు అడ్డంకులు కావని, అవకాశాలను విజయాలుగా మలచుకోవాలని అన్నారు. చదువుతో పాటు అరగంట ఆటలు, వ్యాయామానికి ఖచ్చితంగా కేటాయించాలన్నారు. మానసికంగా దృడంగా ఉండాలని, సమస్యలకు ఆందోళన చెందకుండా, పరిష్కారానికి యోచన చేయాలన్నారు. టాయిలెట్లు, త్రాగునీటి సమస్యతో పాటు ఇంకనూ కావలసిన సౌకర్యాల గురించి దృష్టికి తేవాలన్నారు. పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

# హరీష్ రావు .. ఎక్కడ నీ రాజీనామా !

## - రైతురుణమాఫీ సవాల్ ఏమయ్యింది
## -ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రశ్న

**జగిత్యాల,జూలై18 తెలంగాణ ముచ్చట్లు:**హరీష్‌రావు ..నీ రాజీనామా పత్రం ఎక్కడ? అంటూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రశ్నించారు. రైతు రుణమాఫీ పై కేటీఆర్, హరీష్ రావు చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. ప్రతిపక్ష నాయకులుగా ప్రభుత్వం చేసిన మంచి పనిని హర్షం వ్యక్తం చేయాలని తెలిపారు. భారతదేశ చరిత్రలో రైతు రుణమాఫీ సువర్ణ అక్షరాలతో లిఖింప దగ్గ కార్యక్రమం అన్నారు. రైతుబంధుకు, రైతు రుణమాఫీకి సంబంధం లేదన్నారు. రైతుబంధు యధావిధిగా అమలవుతుందన్నారు. రైతు రుణమాఫీని జీర్ణించుకోలేక కేటీఆర్, హరీష్ రావు, బీజేపీ నాయకులు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. రుణమాఫీకి రేషన్ కార్డుకు సంబంధం లేదన్నారు. పట్టాదారు పాస్ బుక్ కల్గిన ప్రతి రైతుకు ఋణ మాఫీ చేసి తీరుతామన్నారు. రైతు, రైతు కూలీ శ్రేయస్సే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని క్లారిటీ ఇచ్చారు. ఆగస్టు 15లోగా రుణమాఫీ చేస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని రాష్ట్ర మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు.. సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరిన విషయం తెలిసిందే.. సీఎం రేవంత్‌రెడ్డి సవాల్‌ను స్వీకరించిన హరీశ్‌రావు.. 'సీఎం సవాల్‌ను స్వీకరిస్తున్నాను అన్నారు. ప్రతిపక్షంగా అధికార పక్షం ఇచ్చిన హామీలను నెరవేర్చడం మా బాధ్యత అని అన్నారు. అసెంబ్లీ ఎదురుగా ఉన్న అమరవీరుల స్థూపం దగ్గరకు వస్తాను.. ఆగస్టు 15లోపు మీరు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తానని ప్రమాణం చేశారు. ఆగస్టు 15లోపు పూర్తిగా రుణమాఫీ చేయాలి.. రుణమాఫీ చేస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా? అని.. చేయకపోతే సీఎం పదవికి రాజీనామా చేస్తావా? అని హరీశ్ రావు ప్రశ్నించారు. మరి జీవన్ రెడ్డి ప్రశ్నలకు హరీష్ రావును అందరూ ట్రోల్ కి గురిచేస్తున్నారు. రాజీనామా ప్రతంతో సిద్దంగా ఉండాలని సూచిస్తున్నారు. పేజీలు పేజీలు రాజీనామా ప్రతాలతో వస్తే సరిపోదన్నారు. రెండు లైన్లతో రాజీనామా ప్రతం ఉంటే చాలని హరీష్ రావును కాంగ్రెస్ పార్టీ నాయకులు సూచిస్తున్నారు. మరిదీనిపై సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎలా స్పందిస్తారు. ఆయన చెప్పినట్లుగానే రాజీనామా చేస్తారా? అనే దానిపై ఉత్కంఠ నెలకుంది.

# పెద్దమందడిలో రైతు రుణమాఫీ సంబరాలు

## - హాజరైన వనపర్తి మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ శ్రీనివాస్ గౌడ్





**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా రైతులతో కలిసి గురువారం కాంగ్రెస్ నాయకులు పెద్దమందడి మండల కేంద్రంలో బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. అనంతరం పెద్దమందడి బస్టాండ్ ఆవరణము నుండి రైతు వేదిక వరకు ర్యాలీ కొనసాగించారు. అనంతరం రైతు వేదికలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న దృశ్యాలను తిలకించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన రైతు రుణమాఫీ హామీని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు . రైతులందరూ ఈరోజు సంతోషంగా సంబరాలు చేసుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీల్లో రైతు రుణమాఫీతో దాదాపు 5 గ్యారంటీలను అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ శ్రీనివాస్ గౌడ్ గారు వైస్ ఛైర్మెన్ రామకృష్ణారెడ్డి గారు మరియు మాజీ జడ్పిటిసి కొమ్ము వెంకటస్వామి గారు మాజీ ఎంపీపీ రఘుప్రసాద్ గారు మాజీ సర్పంచ్ వెంకటస్వామి గారు సింగల్ విండో డైరెక్టర్ నరేష్ కుమార్ గారు వివిధ గ్రామాల సర్పంచ్ లు ఎంపీటీసీ లు మరియు టీఎంఆర్ నాయకులు టైలర్ రవి రాఘవేందర్ రామంజి హనుమంతు సూరప్రభకర్ పుల్లన్న పామిరెడ్డిపల్లి శ్రీశైలం దొడగుంట్టపల్లి వెంకటేశ్వర్ రెడ్డి తండా నాయకులు అజనేయులు జగత్పల్లి గట్టు యాదవ్ గట్ల ఖానాపూర్ నాయకులు దామోదర్ మనిగిల్ల రాములు దొడగుంట్టపల్లి సుదర్శన్ శేఖర్ వెల్టూరు వివేకానంద చిలకటొంపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, వీరపల్లి వెంకటయ్య, మరియు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు రైతులు రుణమాఫీ సందర్భంగా రేవంత్ రెడ్డి గారికి తుమ్మల నెగేశ్వర్ గారికి మేఘరెడ్డి గారికి మల్లు రవి గారికి చిన్నారెడ్డి గారికి జుపల్లిగారికి పాలభిషేకం చెయ్యడం జరిగింది మరియు అనందోత్సలతో టపాకాయలు కాల్చడం జరిగింది.

# గంజాయి సరఫరా, వినియోగాన్ని సమూలంగా నియంత్రించాలి

## -విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్స్ కమిటీల ద్వారా అవగాహన కార్యక్రమాలు
## -బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి
## -బోనకల్లు పోలీస్ స్టేషన్ అకస్మీకంగా తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు** : మాధకద్రవ్యాల సరఫరా, వినియోగాన్ని సమూలంగా నిర్మూలించడానికి క్షేత్రస్ధాయిలో ప్రత్యేక దృష్టి సారించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. గురువారం బోనకల్లు పోలీస్ స్టేషన్ ను అకస్మికంగా సందర్శించి పోలీస్ స్టేషన్ రికార్డులు తనిఖీ చేశారు. స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరును పరిశీలించారు సెక్టార్ పోలీస్ అధికారులతో మాట్లాడారు. నేరప్రవర్తన కలిగిన హిస్టరీ షీట్, రౌడీ షీట్లను తనిఖీ చేశారు. ఆనంతరం పోలీస్ స్టేషన్ కు వచ్చిన బాదిత ఫిర్యాదుదారులతో మాట్లాడారు. వారి సమస్యలను నేరుగా పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకొవాలని ఎస్సైను ఆదేశించారు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఖమ్మం కమిషనరేట్ పరిధిలో మాదక ద్రవ్యాల సరఫరా, వినియోగం నియంత్రణ,చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిఘా పెంచాలని, సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమ రవాణా నియంత్రించేందుకు రాత్రి గస్తీ, పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్స్ కమిటీల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, గ్రామాలలో ర్యాలీలు, సదస్సులు నిర్వహించి మాదకద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే అనర్ధాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే కాకుండా కట్టుదిట్టమైన నిఘాతో అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకొవాలని స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏ తరహా నేరాలు ఎక్కువ నమోదవుతున్నాయో వాటి నియంత్రణకై దృష్టి పెట్టాలన్నారు. కేసుల నమోదు విషయంలో తత్సారం చేయవద్దన్నారు. అదేవిధంగా ప్రతి కేసులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, తద్వారా బాధితులకు సరియైన న్యాయం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య పరచాలన్నారు.







# మహిళలు ఆర్థిక స్వావలంబన కు ముందుకు నడవాలి

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు** : మహిళలు ఆర్థిక స్వావలంబన కు ముందుకు నడవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టర్, సమీకృత వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ ను సందర్శించి, కూరగాయల వ్యాపారులతో సంభాషించారు. మార్కెట్ లో వసతులు, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. కూరగాయల వ్యాపారంలో లాభనష్టాల గురించి అడిగి తెలుసుకున్నారు. స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్నది అడిగి తెలుసుకున్నారు. స్వయం సహాయక సంఘాల సమావేశాల్లో ఆర్థికంగా అభివృద్ధికి చర్చ జరగాలన్నారు. గ్రామాల్లో ఏ తరహా వ్యాపారానికి డిమాండ్ ఉన్నది యోచన చేయాలన్నారు. గొర్రెలు, మేకల, గేదెల పెంపకం, బ్యూటీ పార్లర్, మీ సేవా కేంద్రాలు తదితర వాటి గురించి చర్చ చేయాలన్నారు. డిమాండ్ ను బట్టి ఆయా వ్యాపారం చేయడానికి ప్రభుత్వం నుండి సహకారం లభిస్తుందన్నారు. గ్రామాల్లో పల్లె దవాఖానాల పరిస్థితి, వైద్యులు అందుబాటులో ఉన్నది, గ్రామ కార్యదర్శి గ్రామానికి వస్తున్నది అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా శిక్షణ



సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీం, స్థానిక కార్పొరేటర్ నరేందర్, మార్కెటింగ్ అధికారి శ్వేత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






# రుణమాఫీ రైతన్నకు వరం

## - మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి
## - ముల్కనూరులో రైతు రుణమాఫీ సంబరాలు

**భీమదేవరపల్లి తెలంగాణ ముచ్చట్లు** : హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తానని ఇచ్చిన మాట ప్రకారం మొదటి దశలో లక్ష రూపాయల నగదు రైతుల ఖాతాలో జమ చేసిన సందర్భంగా. ఈ శుభ సందర్భంగా భీమదేవరపల్లి మండల కేంద్రంలోని మూలుకనూర్ అంబేత్కర్ చౌరస్తా వద్ద ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు.మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి పాలబిషేకం చేసి బాణసంచ ను కాల్చడం జరిగింది మరియు రైతు వేదిక వద్ద ఉత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి రైతు వేదిక శిబిరంలో రైతుల రుణమాఫీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఇతర మంత్రులు పాల్గొన్న కార్యక్రమ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు అధికారులు కాంగ్రెస్ నాయకులు వీక్షించారు లక్ష రుణమాఫీ చేసిన సందర్భంగా రైతు వేదిక వద్ద టపాకులు కాలుస్తూ స్వీట్లు పంపిణీ చేశారు, హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి రుణమాఫీ చేసింది అందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలియపరిచారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన రుణమాఫీలో హుస్నాబాద్ నియోజకవర్గానికి 106 కోట్ల 74 లక్షల రుణమాఫీ జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు పోలీస్ అధికారులు రైతులు, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు,నాయకులు మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు పాల్గొనడం జరిగింది . మరి ముఖ్యంగా రైతు రుణమాఫీ లబ్ధిదారులు మరియు అర్హులైన రైతులందరూ ఈ ఉత్సవ కార్యక్రమంలోహొ పాల్గొనడం జరిగింది

# పెద్దవాగు ప్రాజెక్టు లోతట్టు ప్రాంతాల్లో సహాయక చర్యలపై ఎంపీ రఘురాంరెడ్డి ఆరా

## - భద్రాద్రి కలెక్టర్ కు ఫోన్

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు** : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం లోని పెద్దవాగు ప్రాజెక్టు నిండి.. లోతట్టు ప్రాంతాల్లో వరద ఉధృతి నెలకొనడంతో అక్కడి సహాయక చర్యల గురించి ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి తెలుసుకున్నారు. గురువారం భద్రాద్రి కలెక్టర్ జితేష్ వీ. పాటిల్ కు ఎంపీ స్వయంగా ఫోన్ చేసి.. రక్షణ చర్యలు ముమ్మరం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఎంపీకి వివరించారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళిక చేయాలి


## -రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి




ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళిక చేయాలని రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్లో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి తో కలిసి కలెక్టర్ తో సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా ముందుకు నడవాలన్నారు. ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కేంద్రం నుండి రావాల్సిన నిధుల విషయమై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా సత్తుపల్లి, అశ్వారావుపేట శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్, జారే ఆదినారాయణ, శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, తదితరులు ఉన్నారు.

# ప్రాజెక్ట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : జిల్లాలో చేపడుతున్న వివిధ ప్రాజెక్ట్ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులు చర్యలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో వివిధ ప్రాజెక్టు పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. నేషనల్ హైవే ప్రాజెక్టుల భూ సేకరణ పనులు పూర్తి చేయాలన్నారు. ధాంసలాపురం వద్ద ఎంట్రీ, ఎక్జిట్ కి కావాల్సిన భూ సేకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ప్రాజెక్టుల వారిగా చేయాల్సిన భూసేకరణ, పూర్తి చేసినది, ఇంకనూ చేయాల్సినది, కోర్టు కేసులో వున్నది నివేదిక సమర్పించాలన్నారు. మండలాల వారిగా సమస్యలు సమర్పించాలన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం లింక్ కాల్వ మిగులు భూసేకరణ పై దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో ఎన్ని చెరువులు ఉన్నది, వాటి విస్తీర్ణం, ఆక్రమణలో ఉన్న విస్తీర్ణం, ఆక్రమణతో ప్రభావిత ప్రాంతాల వివరాలతో నివేదిక సమర్పించాలన్నారు. ఇంటిగ్రేటెడ్ హాస్టళ్ల సముదాయం, ఇంటర్నేషనల్ పాఠశాలల ఏర్పాటుకు స్థల సేకరణ పూర్తి చేయాలన్నారు. కూసుమంచి లో 100 పడకల ఆసుపత్రికి, ఐటిఐ, స్వామినాథన్ పాఠశాల తదితర వాటికి స్థల సేకరణ చేయాలన్నారు. ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, ఎస్డీసి రాజేశ్వరి, ఆర్డీవోలు గణేష్, రాజేందర్, ఇర్రిగేషన్, నేషనల్ హైవే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు

## వాతావరణ శాఖ వెల్లడి

హైదరాబాద్,జూలై18 తెలంగాణ ముచ్చట్లు : రానున్న నాలుగు రోజులపాటు తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించింది. దక్షిణ, పరిసర ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం.. దాని అనుబంధ ఆవర్తనం మధ్య ట్రోపోస్పియర్ వరకు విస్తరించి ఎత్తుకు వెళ్లేకొద్ది నైరుతి దిశ వైపు వంగి ఉంది. రుతుపవన ద్రోణి ఈ రోజు కోట, గుణ, కళింగపట్నం మీదుగా వెళ్తూ మధ్య బంగాళాఖాతం వరకు సగటు సముద్ర మట్టానికి 1.5కి.మీ ఎత్తులో కొనసాగుతోంది. గాలి విచ్ఛిన్నతి ఈ రోజు 20 డిగ్రీల ఉత్తర అక్షాంశం గుండా సగటు సముద్ర మట్టానికి 3.1కి.మీ నుంచి 5.8కి.మీ ఎత్తు మధ్యలో కొనసాగుతూ ఎత్తుకు వెళ్లే కొద్దీ దక్షిణం వైపు వంగి ఉంది. ఈ ప్రభావంతో రాష్ట్రంలో నాలుగురోజులపాటు వర్షాలు కురిసే అవకాశముంది. గురువారం, శుక్రవారం రాష్ట్రంలో అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. గురువారం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో అతి నుంచి అత్యంత భారీ వర్షాలు పడే అవకాశముంది. దీంతో ఆ రెండు జిల్లాలకు అధికారులు రెడ్ అలర్ట్ హెచ్చరికలు జారీ చేశారు. కుమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, నల్గొండ, జనగాం, సిద్ధిపేట, యాద్రాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముండటంతో ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ అయ్యాయి. శుక్రవారం ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో అతి నుంచి అత్యంత భారీ వర్షాలు పడనున్నట్లు వాతావరణశాఖ తెలిపింది. దీంతో ఈ నాలుగు జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించింది. కుమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

# జమ్మిచెట్టును రక్షించిన పెబ్బేరు ప్రజలు

## అభినందించిన మాజీ ఎంపి సంతోష్ కుమార్

హైదరాబాద్,జూలై18తెలంగాణ ముచ్చట్లు : గ్రీన్ ఇండియా ఛాలెంజ్ నిర్వాహకుడు, మాజీ ఎంపీ సంతోష్ కుమార్ పెబ్బేరు గ్రామస్తులపై ప్రశంసల వర్షం కురిపించారు. 50 ఏండ్ల నాటి జమ్మిచెట్టుకు ప్రాణం పోయడంపై పెబ్బేరు గ్రామస్తులకు సంతోష్ హ్యాట్సాఫ్ చెప్పారు. వనపర్తి జిల్లా పెబ్బేరులో రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా తొలగించిన 50 ఏండ్ల నాటి జమ్మిచెట్టును స్థానికంగా ఉన్న వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణలో తిరిగి నాటారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పర్యావరణాన్ని రక్షించడంలో పెబ్బేరు గ్రామస్తుల అంకితభావం కనబడుతుందని సంతోష్ తెలిపారు. ఆ గ్రామ ప్రజలను మనం కూడా అనుసరించి, హరిత వారసత్వాన్ని కాపాడుకుందామని మాజీ ఎంపీ సంతోష్ కుమార్ పిలుపునిచ్చారు.

# మీ 'రుణం' తీర్చుకుంటున్నాం

## - ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి చూపుతున్నాం

## - ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

## - రైతు రుణమాఫీ నంబరాల్లో

## -ట్రాక్టర్ నడిపి జోష్ నింపిన ఆర్ఆర్ఆర్, తుంబూరు




ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : కాంగ్రెస్ అంటేనే రైతు సంక్షేమ ప్రభుత్వమని... వారి బాగు కోరుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా రుణమాఫీ అమలు చేసి.. వారి రుణం తీర్చుకుంటున్నామని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.లక్ష పంట రుణాలను మాఫీ చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని గురువారం నాయకన్ గూడెం, కూసుమంచిలో నిర్వహించిన రైతు నంబరాల్లో ఎంపీ పాల్గొన్నారు. నాయకన్ గూడెం టోల్ ప్లాజా నుంచి కూసుమంచిలోని రైతు వేదిక వరకు రైతులు ట్రాక్టర్ల ర్యాలీని నిర్వహించగా ఎంపీ రఘురాం రెడ్డి, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి స్వయంగా ట్రాక్టర్లు నడిపి కర్షకుల్లో ఉత్తేజం నింపారు.

### సీఎం, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీని వానరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు రైతులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు నెలలోనే ఇచ్చిన గ్యారంటీలను అనులు చేసిందన్నారు. రైతులకు ఏక కాలంలో రూ.2లక్షల వరకు రుణాలను మాఫీ చేస్తూ.. మాట నిలబెట్టుకుందన్నారు. గత ప్రభుత్వం రైతులను పట్టించుకోలేదని, వారికి రుణమాఫీ చేయకుండా తాత్సారం చేసిందని విమర్శించారు. రైతులకు వ్యవసాయాన్ని పండుగలా చేసేలా ఈ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధిలో సాగుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేయాలని ఎంపీ కోరారు. ఈ కార్యక్రమాల్లో..: ఎంపీపీ బాణోత్ శ్రీనివాన్ నాయక్, మాజీ ఎంపీపీలు జూకూరి గోపాలరావు, ఎడవెల్లి ముత్తయ్య, రామసహాయం వెంకటరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మట్టి గురవయ్య, నాయకులు కొప్పుల చంద్రశేఖర్ రావు, బాజ్జూరి వెంకటరెడ్డి, భీష్మాచారి, రామిరెడ్డి, వ్యవసాయశాఖ ఏడీఏ విజయచంద్ర, ఏఓ వాణి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పెద్దవాగు వరద ఉధృతి పై ప్రజలను అప్రమత్తం చేయండి

## - అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం

## - భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్, ఎస్పీలకు ఫోన్

## - ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని ఆదేశం

## - ఏపీ ప్రభుత్వంతో కూడా మాట్లాడతానని అభయం



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలోని పెద్దవాగు గేట్లు ఎత్తడంతో దిగువ భాగం, లోతట్టు ప్రాంతాల్లో భారీగా వరద నీరు చేరిందని, ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా తక్షణమే రక్షణ చర్యలు చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. . గురువారం ఆయన హైదరాబాద్ నుంచి భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్, ఎస్పీలకు స్వయంగా ఫోన్ చేసి అక్కడి పరిస్థితిపై పూర్తి వివరాలు తెలుసుకున్నారు. నీటిపారుదల శాఖ, ఇతర అధికారులు, యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి ఎక్కడా ఇబ్బంది తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. నారాయణపురం, ప్రమాదం తలెత్తే లోతట్టు ప్రాంతాల్లోని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. ఆంధ్రా పరిధి కూడా ఉండడంతో అక్కడి ప్రభుత్వంతో కూడా మాట్లాడతానని, పెద్దవాగు వరద ఉధృతితో ఎక్కడా ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక



# కన్నకూతురుపైనే బలాత్కారం

## పోక్సో చట్టం కింద దగుల్బాజీ అరెస్ట్

హైదరాబాద్,జూలై18 తెలంగాణ ముచ్చట్లు : ఓ దగుల్బాజీ తండ్రి కన్న కూతురిపై లైంగికదాడికి పాల్పడ్డాడు. ఈ కీచకున్ని అరెస్టు చేసిన పోలీసులు కేసు నమోదు చేసారు. ఈ సంఘటన రాచకొండ కమిషనరేట్ మేడిపల్లి పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడిపల్లి సాయినగర్ లో నివాసం ఉంటున్న ఓ వ్యక్తి హాస్టల్ లో ఉండి చదువుకుంటున్న తన మైనర్ కూతురును ఇంట్లో తల్లి లేని సమయంలో బలాత్కారం చేశాడు. అనంతరం జరిగిన విషయం పక్కింటి మహిళకు తెలియడంతో పోలీసులకు సమాచారం ఇచ్చింది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు జరిపి నిందితుడ్ని అదుపులోకి తీసుకుని పోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు చేశారు.

# కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు

## అధికారులతో సమీక్షించిన సిఎం రేవంత్

హైదరాబాద్,జూలై18 తెలంగాణ ముచ్చట్లు : కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనుల పురోగతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. జిల్లా సాగు నీటి ప్రాజెక్టు లపైన ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సిఎం సూచించారు. కొడంగల్ లో ఫిష్ మార్కెట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశం ఇచ్చారు. అలాగే మద్దూరు రెసిడెన్షియల్ క్యాంపస్ నిర్మాణం పై పలు సూచనలు చేసారు. ఇక నుంచి కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులపై ప్రతీ నాలుగు వారాలకోసారి రివ్యూ చేస్తాననని సిఎం తెలిపారు. పాలమూరు ప్రాజెక్టుల పూర్తికి ఇటీవల ప్రత్యేక శ్రద్ధ పెట్టిన సిఎం రేవంత్ తన సొంత నియోజకవర్గంలో పనులపై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

# బొగ్గు గనుల వేలం రద్దు చేయాలి

## రాజ్‌భవన్ ముందు కార్మికుల ఆందోళన

హైదరాబాద్,జూలై18తెలంగాణ ముచ్చట్లు : కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బొగ్గు గనులను వేలం వేయడాన్ని వెంటనే రద్దు చేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భూపాలపల్లి బ్రాంచి కమిటీ ఉపాధ్యక్షుడు బడితల సమ్మయ్య డిమాండ్ చేశారు. దేశంలోని 60 బొగ్గు బ్లాకులను వేలం వేయడాన్ని నిరసిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని రాజ్‌భవన్‌ను గురువారం ముట్టడించారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యక్షుడు బడితల సమ్మయ్య ఆధ్వర్యంలో ఏరియా నుంచి పలువురు నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా బడితల సమ్మయ్య మాట్లాడుతూ.. దేశంలో బీజేపీ ప్రభుత్వం మూడో సారి అధికారంలోకి రాగానే త్వరగతినా 60 సింగరేణి బొగ్గు బ్లాకులను వేలం వేసి, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్‌కు అప్పగించే కుట్ర చేస్తుందని మండిపడ్డారు. సింగరేణిని ప్రైవేటీకరణ చేయడం వల్ల దేశంలో అనేకమంది ఉద్యోగాలు కోల్పోయి, వారి కుటుంబాలు రోడ్డు పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలోని శ్రావణపల్లి ఓసీని వేలం వేయడానికి కేంద్రప్రభుత్వం సిద్ధపడిందని, తెలంగాణ రాష్ట్రం నుంచి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి సింగరేణి బొగ్గు బ్లాకులను వేలం వేయడాన్ని అడ్డుకోకపోవడం సిగ్గు చేటన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాకుల వేలాన్ని రద్దు చేసి, దేశంలో 60 బొగ్గు బ్లాకులను సింగరేణికే అప్పగించి, కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలని, లేకుంటే టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# ప్రీ-లాంచ్ ఆఫర్ పేరుతో మోసం

## - 60కోట్లు వసూలు చేసిన జిఎస్సార్ గ్రూప్
## - ఎండీ గుంటుపల్లి శ్రీనివాస్‌రావు అరెస్ట్

హైదరాబాద్,జూలై18తెలంగాణ ముచ్చట్లు : ప్రీ-లాంచ్ ఆఫర్ పేరుతో మోసానికి పాల్పడిన జీఎస్ఆర్ ఇన్‌ఫ్రా గ్రూప్ కేసును సైబరాబాద్ పోలీసులు ఛేదించారు. సంస్థ ఎండీ గుంటుపల్లి శ్రీనివాస్‌రావును గురువారం అరెస్ట్ చేశారు. కొల్లూరులో తక్కువ ధరకే విల్లాలు అంటూ ప్రీ-లాంచ్ పేరుతో జీఎస్ఆర్ సంస్థ ప్రచారం చేసింది. దీంతో కొనుగోలు ముందుకొచ్చిన వారి నుంచి దాదాపు రూ.60 కోట్లు వసూలు చేశారు. మూడేళ్లలో విల్లాలను అప్పగిస్తామని లేకపోతే 24శాతం వడ్డీతో చెల్లించిన డబ్బును తిరిగిస్తామని హామీ ఇచ్చారు. మూడేళ్లు గడిచినా డబ్బు తిరిగి ఇవ్వకపోవడంతో బాధితులు సంస్థపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు తాజాగా సంస్థ ఎండీని అదుపులోకి తీసుకున్నారు.

# రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలు

## - అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు
## - సి.ఎస్ శాంతి కుమారి టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష



హైదరాబాద్, జూలై 18 తెలంగాణ ముచ్చట్లు : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వరావుపేట పెద్దవాగుకు పెద్ద ఎత్తున వరద రావడం వల్ల గేట్లు ఎత్తడంతో దిగువ భాగంలోని గ్రామాల రైతులు వరద నీటిలో చిక్కుకున్న సంఘటనకై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, ఎస్.పి, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో నేడు సాయంత్రం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి సహాయ పునరావాస చర్యలను సమీక్షించారు. డీజిపి జితేందర్, విపత్తుల నిర్వహణ శాఖ డీజీ , నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జ లు కూడా పాల్గొన్న ఈ టెలీకాన్ఫరెన్స్ లో సి.ఎస్ మాట్లాడుతూ, ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రాణనష్టం కలగవద్దని రాష్ట్ర ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. పెద్ద వాగు కు చెందిన మూడు గేట్లు ఎత్తడంతో సమీపంలోని నాలుగు గ్రామాలలోకి వరద నీరు ఒక్క సారిగా చేరడంతో వ్యవసాయ భూముల్లో నీటిలో చిక్కుకున్న 28 మందిని రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ బృందాలు వెంటనే రంగంలోకి దిగి రెండు హెలికాప్టర్ల సహాయంతో రక్షించి సురక్షింత ప్రాంతాలకు తరలిచామని జిల్లా కలెక్టర్ తెలిపారు. మరో 20 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించే పక్రియ కొనసాగుతోందని తెలిపారు. ఇప్పటికీ ఎన్డీఆర్ఎఫ్, రాష్ట్ర రెస్క్యూ బృందాలు సహాయ పునరావాస కార్యక్రమాలలో నిమగ్నమై ఉన్నాయని అన్నారు. గుమ్మడివెల్లి, కోయగూడెం, కొత్తూరు, గాజులపల్లి గ్రామాల ప్రజలను పునరావాస శిబిరాల్లోకి తరలించే పక్రియ కొనసాగుతుందని కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలు అత్యంత ప్రధానమని, సహాయ పునరావాస కార్యక్రమాలకు సంబంధించి హైదరాబాద్ నుండి ఏవిధమైన సహాయ సహకారాలు కావాలన్న అందించేందుకు సిద్ధంగా ఉన్నామని సి.ఎస్ స్పష్టం చేశారు. పరిసర గ్రామాల్లోని చెరువులు, కుంటలు తెగకుండా ముందస్తు చర్యలను చేపట్టాలని జిల్లా యంత్రాంగానికి సి.ఎస్ సూచించారు. భారీ వర్షాలు, వరదల వల్ల సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించామని డీజీపీ జితెందర్ తెలిపారు. భారీ వర్షాల వల్ల ఒక్కసారిగా 40 వేల క్యూసెక్కుల వరద రావడంతో గేట్లు ఎత్తాల్సివచ్చిందని, ప్రస్తుతం వరద తగ్గిందని నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా వివరించారు. సిఇ తో పాటు ఇతర సీనియర్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుంటున్నారని అన్నారు.

# ఏక కాలంలో 2 లక్షల రుణమాఫీ

## - దేశ చరిత్రలో ఇదో అపూర్వ ఘట్టం
## - కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ఇది సాధ్యమైంది
## - మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి ఆనందం



కామారెడ్డి, తెలంగాణముచ్చట్లు :దేశ చరిత్రలోనే ఒకేసారి రూ.2 లక్షల వరకు రైతులకు రుణమాఫీ ఎప్పుడు జరగలేదని.. ఇదే తొలిసారి అని మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. అది కూడా రేవంత్‌రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ఇది సాధ్యమైందని ఆయన స్పష్టం చేశారు. గురువారం దేశాయిపేట రైతు వేదికపై ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ముఖాముఖి కార్యక్రమంలో పోచారం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ.. ఇదో గొప్ప సంఘటనగా అభివర్ణించారు. రైతుల జీవితంలో ఇంత వరకు జరగని సంఘటన ఇప్పుడు జరుగుతుందన్నారు. తాను 2014 నుంచి 2018 వరకు వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో రూ. లక్ష వరకు రుణాలను మాఫీ చేశామని గుర్తు చేశారు. అదీకూడా రూ.25 వేలు చొప్పున నాలుగు విడతలుగా చేశామని చెప్పారు. అందుకోసం నాడు రూ.16,170 కోట్లు ఖర్చు అయిందని వివరించారు. అయితే 2018 అనంతరం రెండో విడత ప్రభుత్వంలో రూ. 20 వేల కోట్ల రుణాలు ఉండగా.. రూ.12 వేల కోట్ల వరకు మాత్రమే అందించారని తెలిపారు. ఒకా రూ. 8 వేల కోట్లు రైతుల ఖాతాలలో జమ కాలేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కానీ నలబై లక్షల మంది రైతులకు రూ.31 వేల కోట్లు.. రెండు లక్షల రూపాయల వరకు ఒకేసారి అందించడం మాత్రం భారతదేశంలో ఇదే ప్రథమం అని స్పష్టం చేశారు. ఇలాంటిది గతంలో ఎప్పుడు జరగలేదని... అందుకే సంబురాలు చేసుకుంటున్నామని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# రైతురుణ మాఫీతో రైతుల్లో ఆనందం

## పండగ చేసుకుంటున్నారన్న మంత్రి కోమటిరెడ్డి

నల్లగొండ,జూలై18తెలంగాణ ముచ్చట్లు : ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేసిన సీఎం రేవంత్ రెడ్డికి.. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. నల్లగొండ నియోజకవర్గంలో 8వేల 358 ఖాతాల ద్వారా 7 వేల 890 కుటుంబాలకు రుణమాఫీ జరిగిందన్నారు. తెలంగాణ వ్యాప్తంగా రైతులు పండుగ చేసుకుంటున్నా రని అన్నారు. రైతు రుణమాఫీకి కాంగ్రెస్ ప్రభుత్వం 46.16 కోట్ల రూపాయలు కేటాయించిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా లక్ష రూపాయల లోపు రుణాలు కలిగిన దాదాపు 11 కోట్ల కుటుంబాలకి 11.50 లక్షల ఖాతాల ద్వారా రూ. 6వేల 098 కోట్ల రూపాయల రుణాలు మాఫీ జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ ప్రకటించడంతో రైతుల హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులు భారీ బైక్ ర్యాలీచేశారు. పెర్కిట్ నుండి మామిడిపల్లి చౌరస్తా మీదుగా ఆర్మూర్ పట్టణం లోని రైతు వేదికకు ర్యాలీగా రైతులు తరలివచ్చారు. మోర్తాడ్ లో ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు.

# రుణమాఫీ నిధులను ఇతర అప్పులుకు వాడొద్దు

## - నిర్దేశించిన లక్ష్యం మేరకే ఉపయోగించాలి
## - బ్యాంకర్లకు డిప్యూటి సిఎం భట్టి సూచన
## - రుణమాఫీపై బ్యాంకర్లతో సమీక్ష

హైదరాబాద్,జూలై18తెలంగాణ ముచ్చట్లు : రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసే నిధులను రుణమాఫీకే వినియోగించా లని.. ఇతర అప్పులకు ఎట్టి పరిస్థితుల్లోనూ జమ చేయొద్దని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క బ్యాంకర్లకు సూచించారు. ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టొద్దన్నారు. కేవలం వ్యవసాయ రుణాలను మాఫీచేస్తున్నందున వాటికే జమచేయాలన్నారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ప్రజాభవన్‌లో బ్యాంకర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. రైతు రుణమాఫీ దేశంలోనే చరిత్రాత్మక నిర్ణయమని చెప్పారు. రూ.2లక్షల రుణమాఫీ పథకం ద్వారా ఒకేసారి రూ.31వేల కోట్లు ఏ రాష్ట్రంలోనూ మాఫీ చేయలేదన్నారు. ఆగస్టు నెల దాటకముందే రుణమాఫీ కింద రూ.31వేల కోట్ల నిధులను విడుదల చేస్తాం. గురువారం సాయంత్రం 11 లక్షలకు పైగా రైతులకు రూ.6వేల కోట్లు విడుదల చేస్తున్నాం. ఈ నెలలలోనే రెండో దఫా రూ.లక్షన్నర వరకు బకాయి ఉన్న రైతులకు, ఆ తర్వాత రూ.2లక్షల వరకు రుణాలకు నిధులు విడుదల చేస్తాం అన్నారు. రూ.2 లక్షలకు పైబడి రుణం ఉన్న రైతులతో బ్యాంకర్లు మాట్లాడి మిగిలిన మొత్తాన్ని రికవరీ చేసుకోవాలి. ప్రభుత్వం మంజూరు చేసే రూ.2లక్షలు కలిపి మొత్తంగా ఏ రైతూ రుణ బకాయి ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అధికారంలోకి వచ్చేముందు పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేతగా నేను రైతు రుణమాఫీ గ్యారంటీ కార్డుపై సంతకం చేసి ప్రచారంలోకి వెళ్లాం. ఇచ్చిన మాటకు కట్టుబడి తూచా తప్పకుండా రైతు రుణమాఫీని అమలు చేసి చూపిస్తున్నాం అని అన్నారు. రూ.31వేల కోట్ల నిధులను 40లక్షల బ్యాంకు ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం జమ చేస్తుంది. దేశ బ్యాంకింగ్ రంగంలో ఇంత పెద్ద మొత్తంలో ఒకేసారి రికవరీ కావడం ఓ చరిత్ర. కార్పొరేట్ బ్యాంకింగ్‌లోనూ ఇంతలా ఒకేసారి జరగలేదు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం.. బ్యాంకింగ్ వ్యవస్థకు పెద్ద ప్రోత్సాహం. రైతుల తరహాలోనే బ్యాంకర్లు కూడా పండుగ చేసుకోవాలి. వ్యవసాయరంగ అభివృద్ధి కోసం భవిష్యత్తులో ఎన్నో కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకురాబోతోంది. రైతు రుణమాఫీ కింద వచ్చిన నిధులను బ్యాంకర్లు జమ చేసుకొని.. భవిష్యత్తు అవసరాల కోసం రైతులకు వెంటనే రుణాలు మంజూరు చేయాలి. రుణాలు ఇచ్చే విషయంలో ఎక్కడా అశ్రద్ధ చూపొద్దు. లీడ్ బ్యాంకు పెద్దన్న పాత్ర పోషించాలని భట్టి విక్రమార్క సూచించారు.

# రుణమాఫీ జరిగింది...రాజీనామా చేయి

## హరీష్ రావుకు ఆది శ్రీనివాస్ సవాల్

రాజన్న సిరిసిల్ల,జూలై18తెలంగాణ ముచ్చట్లు : రుణమాఫీ జరిగింది..రాజీనామాకు సిద్ధంగా ఉండాలని సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావుకు విప్ ఆది శ్రీనివాస్ సవాల్ విసిరారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిజామాబాద్ లో రైతులకి రుణమాఫీ సంబరాల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ట్రాక్టర్ నడుపుతూ రైతు వేదికవద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరీష్ రావుకు సవాల్ విసిరారు. మీరు మానసికంగా సిద్దంగా ఉండాలంటూ ... స్పీకర్ ఫార్మెట్ లో రాజీనామా లెటర్ తయారు సుకోవాలన్నారు. రుణమాఫీ గురించి బీఆరఎస్ నేతలు ఎన్నో అవాకులు, చవాకులు పేల్చారని.. కాని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినమాటకు కట్టుబడి.. రైతులకు రుణమాఫీ చేసిందన్నారు. గత ప్రభుత్వం రైతు బంధును గుట్టలకు, చెట్లకు, వాగులకు, వంకలకు.. ఇంకా అనర్హులకు కూడా రైతుబంధును కట్టబెట్టిందన్నారు. నేడు రైతుబంధును రైతు భరోసాగా మార్చి నిజమైన రైతులకు రైతు భరోసా అందజేస్తున్నామన్నారు. ఓవైపు బీఆర్ఎస్ మరో బీజేపీ సన్నాయి నొక్కులు నొక్కుతూ... నిబద్ధతతో రైతులకు రుణమాఫీ చేస్తే అక్కడక్కడ హరీష్ రావు, కేటీఆర్ , కిషన్ రెడ్డి, బండి సంజయ్ రాష్ట్ర ప్రభుత్వంపై లేని పని విమర్శలు చేస్తున్నారన్నారు.

# నిరుద్యోగ సమస్యలపై సిఎంతో చర్చిస్తాం: బల్మూరి

హైదరాబాద్,జూలై18తెలంగాణ ముచ్చట్లు : నిరుద్యోగుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తామని, సానుకూలమైన ప్రకటన వచ్చేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తెలిపారు. నగరంలోని బేగంపేట్ టూరిజం ఎ÷-లాజాలో నిరుద్యోగులతో ఎంపీ చామల కిరణ్‌తో కలిసి బల్మూరి సమావేశమై నిరుద్యోగుల డిమాండ్లపై చర్చించారు. ఈ సందర్భంగా బల్మూరి మాట్లాడుతూ.. డీఎస్సీ, గ్రూప్-2 పరీక్షల మధ్య తక్కువ వ్యవధి ఉందన్నారు. అయితే, అవి ఉద్దేశపూర్వకంగా ఇచ్చిన తేదీలు కావని చెప్పారు. గ్రూప్-2 పరీక్షలపై సానుకూలమైన ప్రకటన వచ్చేలా చూస్తామని, త్వరలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని తెలిపారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక

## వినుకొండ పట్టణం లో ని ముళ్లమూరు బస్ స్టాండ్ సమీపంలో విచక్షణ రహితంగా నడిరోడ్డుపై నరికిన ప్రత్యర్థి

పల్నాడు జిల్లా,వినుకొండ, తెలంగాణ ముచ్చట్లు : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ నాయకుడు రషీద్ పై కత్తితో దాడి చేసి చంపిన జిలానీ రషీద్ రెండు చేతులు నరికి మెడపై కత్తితో దాడి బ్రాందీ షాపులో సేల్స్ మాన్గా పనిచేస్తున్న షేక్ రషీద్ (25) ను పట్టణానికి చెందిన షేక్ జిలాని అనే యువకుడు దారుణానికి పాల్పడ్డాడు.పల్నాడు జిల్లా ఏఎస్పి లక్ష్మీపతి పట్టణ సీఐ సాంబశివరావు మృతదేహాన్ని సందర్శించి బాధితుల నుంచి ఫిర్యాదు సేకరించారు.



## భూ యజమానితో సంబంధం లేకుండా కౌలు రైతులందరికీ కౌలు కార్డులు ఇవ్వాలి

### ఏపీ కౌల్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పిసుధాకర్

ఆత్మకూరు,తెలంగాణ ముచ్చట్లు : నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండలం లోని కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి సుధాకర్, రైతు సంఘం ఆత్మకూరు మండల కార్యదర్శి వీరన్న బాపనంతపురం గ్రామం సచివాలయంలో కౌలు రైతుల , రైతుల, వ్యవసాయ కూలీల సమస్యలపై కార్యదర్శికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ,, కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ కింద తక్షణమే 20 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. అట్లాగే కౌలు రైతులకు , భూ యజమానితో సంబంధం లేకుండా కౌలు రైతులందరికీ కౌన్ కార్డులు ఇవ్వాలని, వైఎస్ఆర్సిపి ప్రభుత్వం 2019లో తీసుకొచ్చిన చట్టాన్ని రద్దుచేసి 2011 చట్టాన్ని అమలు చేయాలన్నారు. వ్యవసాయ కూలీలకు పెండింగ్ లో ఉన్న ఉపాధి బిల్లులు చెల్లించి, ఉపాధి పనులు 200 రోజులకు పెంచాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో బాబనంతపురం గ్రామ రైతులు ఎన్. రాముడు కే కోటేశ్వర్ రెడ్డి, ఎన్ నాగిరెడ్డి, పుల్లయ్య ఎల్లయ్య శివారెడ్డి వెంకటేశ్వర్లు ఏసన్న తదితరులు పాల్గొన్నారు.









## ఎంపీ విజయసాయిరెడ్డి విలేకరులను దూషించడం దుర్మార్గమైన చర్య

### - ఎంపీ విజయసాయిరెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి

### - ఆత్మకూర్ ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా డిమాండ్

ఆత్మకూరు, తెలంగాణ ముచ్చట్లు : ఎంపీ విజయ సాయి రెడ్డి ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేసే జర్నలిస్టులను అసభ్యకరమైన పదజాలంతో మాట్లాడడం సరైనది కాదని వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆత్మకూరు పట్టణం ఫ్రంట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు డిమాండ్ చేశారు. నంద్యాల జిల్లా ఆత్మకూరు పట్టణంలో గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు మాట్లాడుతూ పెద్దల సభలో ఉన్నటువంటి విజయసాయిరెడ్డి విలేకరులను దూషించడం సరియైనది కాదని వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని మండిపడ్డారు. తన ఎంపీ పదవికి రాజీనామా చేయాలని సిబిఐ దర్యాప్తు చేయాలని పేర్కొన్నారు పత్రికా స్వేచ్ఛను కాల రాస్తున్నారని జర్నలిస్టులు అందరు తదనంతరం కలిసి రాష్ట్రమంతా భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఎంపీ విజయసాయిరెడ్డి ఫోటోలన మంటలలో దగ్ధం చేశారు.

# బోగస్ పింఛన్లను ఏరి వేయాలి

### "కాంగ్రెస్ పార్టీ మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి వేలూరు శ్రీనివాస్ రెడ్డి"




పులివెందుల, తెలంగాణ ముచ్చట్లు : వైసీపీ పాలనలో పింఛన్దారుల ఎంపికలో భారీ అక్రమాలు చోటుచేసుకున్నాయని అంగవైకల్యం లేకపోయినా, ఎక్కువ భూములు ఉన్నా, వయసు తక్కువగా ఉన్నా పింఛన్లకు ఎంపిక చేసి అర్హులైన పింఛన్ దారులకు మొండి చేయి చూపించారని అని కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి వేలూరు శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. వైసీపీ నాయకుల అండదండలతో వాలంటీర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరించారని అర్హత లేకపోయినా వైసీపీ సానుభూతి పరుడైతే చాలు పింఛన్కు అర్హుడే అన్న చందాన వ్యవహరించారని తెలిపారు. చాలామంది అనర్హులు నకిలీ ధ్రువపత్రాలు సమర్పించి పింఛన్లు అందుకుంటున్నారు. దీనిపై కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదని అన్నారు. రాష్ట్రంలో వేల సంఖ్యలో బోగస్ పింఛన్ల దందా నడుస్తోంది. నకిలీ ధ్రువపత్రాలతో చాలామంది పింఛన్లు పొందుతున్నారు. ముఖ్యంగా దివ్యాంగులకు బోగస్ ధ్రువపత్రాలు విచ్చలవిడిగా మంజూరవుతున్నాయని అన్నారు. దీనికి ప్రతి జిల్లా కేంద్రంలో ఒక ముఠా నడుస్తోందని. వివిధ మండలాల నుంచి జిల్లా కేంద్ర ఆసుపత్రికి లేదా జిల్లాలో సదరం శిబిరం నిర్వహిస్తున్న డాక్టర్ల వద్ద ఈ ముఠా వాలిపోతుందని అన్నారు. ఆపై ఆ వైద్యుల వద్దకు సదరం ధ్రువపత్రం కోసం వచ్చే అభ్యర్థి వద్ద రూ.10వేల వరకు వసూలు చేసి కథ నడిపిస్తున్నారు. ఈ విధంగా ప్రతి జిల్లా వ్యాప్తంగా బోగస్ పింఛన్లు గత ఐదేళ్లలో పుట్టగొడుగుల్లా పెరిగిపోయాయి. భూములు ఎక్కువగా ఉన్నా కొంత మంది పింఛన్లు పొందుతున్నారని అన్నారు. అలాగే ఒక రేషను కార్డుపై ఒక పింఛను మాత్రమే అర్హతగా ఉంది. కానీ ఒకే ఇంటిలో ఇద్దరు చొప్పున పింఛన్లు పొందుతున్న వారు ప్రతి జిల్లాలో చాలామంది ఉన్నారు. అలాగే మరికొందరు తమకు ఎటువంటి దీర్ఘకాలిక వ్యాధులు లేకపోయినా బోగస్ సర్టిఫికెట్లతో ఎంచక్కా వేల రూపాయల పింఛను పొందుతున్నారు. అదే విధంగా కొంతమంది మహిళలు తమ భర్తలకు దూరంగా ఉంటున్నారు. అయితే, వారు తమ భర్తలు చనిపోయారంటూ తప్పుడు ధ్రువపత్రాలు సమర్పించి వితంతు పింఛన్లు అందుకుంటున్నారని తెలిపారు. ఇలా వైసీపీ ప్రభుత్వంలో భారీ ఎత్తున బోగస్ పింఛన్లు మంజూరయ్యాయి. ప్రతి గ్రామం, వార్డులో అనర్హులు ఉన్నారని అన్నారు. అన్ని అర్హతలు ఉన్నా చాలామందికి పింఛన్లు మంజూరు కాలేదు అని అలాగే, అర్హుల పింఛన్లు కూడా వివిధ కారణాలను చూపి వాలంటీర్లు తొలగించారు. 300 యూనిట్లు దాటి విద్యుత్ వాడుతున్నట్లు వేరే వినియోగదారుని మీటరుకు అర్హుడి ఆధార్ను లింక్ చేసి పింఛన్ల తొలగింపునకు ఒడిగట్టిన సంఘనలు ఉన్నాయి. ఈ అక్రమ పింఛన్లపై నూతన కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోని గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో సామాజిక తనిఖీలు నిర్వహించి బోగస్ పింఛన్లను ఏరివేయాలని, అర్హులకు మంజూరు చేయాలని వేలూరు శ్రీనివాస్ రెడ్డి కూటమి ప్రభుత్వాన్ని కోరారు.

## యర్రగొండపాలెం నియోజకవర్గంలోని జగనన్న కాలానీలలో జరిగిన అవినీతిపై త్వరలోనే విచారణ జరిపిస్తాం : ఎరిక్షన్ బాబు

### నియోజకవర్గంలో ఇసుకను దోచుకున్న వైసీపీ నాయకులను, కాంట్రాక్టర్లను వదిలిపెట్టే సమస్యే లేదు




ప్రకాశం జిల్లా , తెలంగాణ ముచ్చట్లు : యర్రగొండపాలెం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గారు మాట్లాడుతూ యర్రగొండపాలెం నియోజకవర్గం లో జగనన్న కాలానీల పేరిట భూముల యజమానులు, కాంట్రాక్టర్లకు తప్ప ప్రజలకు న్యాయం జరిగిందేమి లేదని, వైసీపీ నాయకులు వారి జేబులు నింపుకున్నారని, లబ్ధిదారులకు కాకుండా వేరే వాళ్లకు ఇళ్ల స్థలాలను అప్పాజెప్పారని తెలిపారు.యర్రగొండపాలెం నియోజకవర్గంలో వైసీపీ ప్రభుత్వంలో ఇసుకను దోచుకున్న వైసీపీ నాయకులను జిల్లా అధికార యంత్రాంగం నుండి కఠిన చర్యలు తీసుకునేలా కోరామని తెలిపారు. టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఉచిత ఇసుకను ఇస్తుంటే వైసీపీ ఓర్వలేక తప్పుడు ప్రచారం చేస్తుందన్నారు.ఐదేళ్ల వైసీపీ పాలనలో జరిగిన అక్రమాలు, దోపిడీలపై ప్రజలకు వాస్తవాలు తెలియజేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్వేతపత్రాలను విడుదల చేయడం జరుగుతుంది. వైసీపీ పాలకులు ఏ విధంగా అక్రమాలు, దందాలు చేశారో, ఏంత దోచుకున్నారో ఆధారాలతో సహా శ్వేతపత్రాల ద్వారా బయటపెడుతున్నామన్నారు. చిత్తూరులో 782 ఎకరాలు, ఒంగోలులో నకిలీ పత్రాలతో రూ.101 కోట్ల ఆస్తి కాజేసేందుకు యత్నించారు. వీటిపై విచారణ చేపట్టాం, 13,800 ఎకరాల ఆవ భూములను వైసీపీ నేతలకు ధారాదత్తం చేశారు. తక్కువ ధరకు 40 వేల ఎకరాలు కొన్నారు. అధికారులను బెదిరించి భూములకుపట్టాలుతెచ్చుకునేవారు.వాటిలో భవనాలు కట్టుకున్నారన్నారు. ఈ మీడియా సమావేశంలో యర్రగొండపాలెం మండల టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్ నిర్వహించిన బీటెక్ రవి



పులివెందుల,తెలంగాణముచ్చట్లు :పులివెందుల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం టీడీపి నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి ప్రజా దర్బార్ నిర్వహించారు. స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున ఆయనను కలిసి తమ సమస్యలు పరిష్కరించాలంటూ విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి తన శాయశక్తుల కృషిచేస్తోందని. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎలాంటి భరోసా లభించక సామాన్యులు అనేక కష్టాలను ఎదుర్కొన్నారని అన్నారు.




## చౌక ధరల దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మార్వో

ప్రకాశం జిల్లా, తెలంగాణ ముచ్చట్లు : కొమరోలు పట్టణంలో ప్రభుత్వ చౌక ధరల దుకాణాన్ని ఎమ్మార్వో మల్లికార్జున నాయుడు టిడిపి నాయకులు సంజీవరెడ్డి ప్రారంభించారు. ఈ చౌక ధరల దుకాణంలో బియ్యం కందిపప్పు బహిరంగ మార్కెట్లలో కన్నా తక్కువ ధరకే అందిస్తున్నామని ఎమ్మార్వో మల్లికార్జున నాయుడు తెలిపారు. బహిరంగ మార్కెట్లలో మంచి రకం బియ్యం 55 రూపాయలు ఉండగా 49 రూపాయలకే అందిస్తున్నామని కందిపప్పు 181 రూపాయలు ఉండగా 160 రూపాయలకే అందిస్తున్నామని ఎమ్మార్వో మల్లికార్జున నాయుడు చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకుడు నారాయణ,టిడిపి పట్టణ అధ్యక్షుడు, ఎంపీడీవో మరియు టిడిపి నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఎరువుల దుకాణాల తనిఖీ

పులివెందుల, తెలంగాణ ముచ్చట్లు : పులివెందుల పట్టణంలోని పలు ఎరువులు, పురుగు మందుల దుకాణాలను గురువారం ముద్దనూరు ఏడీఏ వెంకటసుబ్బయ్య, ఏవో నాగలక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పట్టణంలో ఎరువులు, పురుగు మందుల దుకాణాలలోని నిల్వలను, పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. నకిలీ మందులు, ఎరువులు, విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని దుకాణదారులను హెచ్చరించారు. రైతులు కొనుగోలు చేసిన వాటికి తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలని తెలిపారు.




## ప్రకాశం జిల్లా కలెక్టర్ కొండేపిలో పర్యటించారు

ప్రకాశం జిల్లా కొండేపి, తెలంగాణ ముచ్చట్లు : జాళ్ల పాలెం రోడ్డులో ఉన్న రామతీర్థం జలాశయంనుంచి వచ్చే. రక్షిత మంచినీటి పథకాన్ని.పరిశీలించారు. ఈ రక్షిత మంచినీటి పథకం నుండి. ఏ గ్రామాలకి మంచినీళ్లు వెళతాయి. మంచినీరుని ఎన్ని రోజులకి టెస్టులు చేస్తారు అని అధికారులు అడిగి తెలుసుకున్నారు ప్రాజెక్టు పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలకు. స్వచ్ఛమైన మంచినీళ్లు అందించాల్సిందిగా ఆదేశించారు పెద్ద కళ్ళగుంట కి చెందిన కొల్లూరి ప్రసాద్ అనే రైతు. కలెక్టర్ దృష్టికి కళ్ల గుంట కి వెళ్లాలంటే. రోడ్డు అను కొని చెత్తాచెదారం పేరుకుపోయి రాత్రి వేళల్లో ఇబ్బంది పడుతున్నామని. కలెక్టర్ గారి దృష్టికి తీసుకువెళ్ళేరు.

# సినిమా న్యూస్




## జాన్వికి పోటీ వచ్చేస్తున్న అమ్మడు..!






నార్త్ ఇండియన్ బ్యూటీస్ కి తెలుగులో హీరోయిన్స్ గా ఎక్కువ అవకాశాలు వస్తూ ఉంటాయి. గత రెండు దశాబ్దాల కాలంలో చాలా మంది నార్త్ ఇండియన్ భామలు తెలుగులో స్టార్ హీరోయిన్స్ గా తమ సత్తా చాటారు. తమన్నా, కాజల్ అగర్వాల్, రకు ప్రీత్ సింగ్ లాంటి బ్యూటీస్ టాప్ స్టార్స్ గా చలామణి అయ్యారు. అయితే ఇప్పుడు టాలీవుడ్‌లో కాంపిటేషన్ ఎక్కువైంది. మల్లు బ్యూటీస్ మంచి అవకాశాలు అందుకుంటున్నారు. అలాగే కన్నడ భామలు కూడా హీరోయిన్స్ గా వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇలాంటి సమయంలో ఇద్దరు నార్త్ ఇండియన్ బ్యూటీస్ మొదటి సినిమా రిలీజ్ కాకుండా మరో రెండు, మూడు తెలుగు సినిమాలలో ఛాన్స్ లు అందుకున్నారు. వారిలో జాన్వీ కపూర్ పేరు ముందుగా చెప్పుకోవాలి. అతిలోక సుందరి శ్రీదేవి కూతురుగానే ఈ బ్యూటీ టాలీవుడ్ లోకి దేవర మూవీతో ఎంట్రీ ఇస్తోంది. అయితే ఇప్పటికే జాన్వీ కపూర్ బాలీవుడ్ లో అడుగుపెట్టి వరుస సినిమాలు చేసింది. టాప్ హీరోస్ తో మాత్రం ఇప్పటి వరకు బాలీవుడ్ లో ఛాన్స్ లు అందుకోలేదు. తెలుగులో అరంగేట్రంతోనే ఎన్టీఆర్ లాంటి స్టార్ హీరోకి జోడీగా ఏకంగా పాన్ ఇండియా సినిమాలో జాన్వీ కపూర్ ఛాన్స్ అందుకుంది. ఈ సినిమా షూటింగ్ దశలో ఉండగానే రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కబోయే %=జ%16 సినిమాలో హీరోయిన్ గా కన్ఫర్మ్ అయ్యింది. దీంతో పాటు నేచురల్ స్టార్ నాని 33వ సినిమాలో కూడా జాన్వీ కపూర్ హీరోయిన్ గా ఖరారు అయ్యిందని తెలుస్తోంది. అలాగే దేవర పార్ట్ 2లో కూడా జాన్వీ కపూర్ ఉండబోతోంది. అంటే మొదటి సినిమా రిలీజ్ కాకుండానే జాన్వీ కపూర్ మరో మూడు సినిమాలని చేతిలో పెట్టుకుంది. రాబోయే రోజుల్లో జాన్వీ టాలీవుడ్ లో డామినేట్ చేసే అవకాశం యంది. అయితే ఈ టైమ్ లో ఈమెకు పోటీగా మరో బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే మిస్టర్ బచ్చన్ సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెడుతోంది. విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న సినిమాలో భాగ్యశ్రీ హీరోయిన్ గా కన్ఫర్మ్ అయ్యింది. దాంతో పాటు దుల్కర్ సల్మాన్ యంగ్ దర్శకుడితో చేయబోయే నెక్స్ట్ తెలుగు సినిమాలో కూడా భాగ్యశ్రీనే హీరోయిన్ గా ఎంపికైంది. మరి కొన్ని ప్రాజెక్ట్స్ కోసం కూడా భాగ్యశ్రీ పేరు ఇప్పుడు టాలీవుడ్ లో వినిపిస్తోంది. మొదటి చిత్రం రిలీజ్ కాకుండానే వరుసగా అవకాశాలు అందుకుంటున్న నార్త్ ఇండియన్ బ్యూటీస్ గా ఇప్పుడు జాన్వీ కపూర్, భాగ్యశ్రీ ఉన్నారు. వీరు చేస్తోన్న సినిమాలు సక్సెస్ అయితే మాత్రం నెక్స్ట్ టాలీవుడ్ స్టార్ హీరోయిన్స్ రేస్ లో పోటీ పడే ఛాన్స్ అయితే స్పష్టంగా కనిపిస్తోంది.

## అందాల 'యానిమల్' మళ్లీ...!




రణబీర్ కపూర్, సందీప్ వంగ కాంబోలో వచ్చిన యానిమల్ సినిమా ఏ స్థాయి విజయాన్ని సొంతం చేసుకుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆ సినిమాలో హీరోయిన్ గా రణబీర్ కపూర్ కి జోడీగా రష్మిక మందన్న నటించినప్పటికీ కీలక పాత్రలో నటించిన తృప్తి డిమ్రి కి ఎక్కువ గుర్తింపు దక్కింది అనడంలో సందేహం లేదు. యానిమల్ ముందు వరకు తృప్తి డిమ్రి గురించి పెద్దగా జనాలకు తెలియదు. వెబ్ సిరీస్ ద్వారా కొద్ది మందికి మాత్రమే తెలిసిన తృప్తి డిమ్రి యానిమల్ సినిమా తర్వాత పాన్ ఇండియా స్థాయిలో స్టార్ హీరోయిన్ గా మంచి ఫాలోయింగ్ ను సొంతం చేసుకుని వరుసగా ఆఫర్లు సొంతం చేసుకుంటుంది. హీరోయిన్ గా ఒక వైపు వరుస సినిమాలు చేస్తున్న తృప్తి డిమ్రి మరో వైపు ఇలాంటి అందాల ఆరబోత ఫోటోలను సోషల్ మీడియా ద్వారా షేర్ చేస్తూ వస్తుంది. ఆకట్టుకునే అందం ఈ అమ్మడి సొంతం అంటూ ప్రతి సారి కూడా నెటిజన్స్ మరియు ఆమె ఫాలోవర్స్ కామెంట్స్ చేస్తూనే ఉన్నారు. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన బ్లాక్ డ్రెస్ పిక్స్ తో నెటిజన్స్ చూపు తిప్పుకోనివ్వడం లేదు. క్లీ వేజ్ షో తో పాటు, థైస్ ను ఎక్స్ పోజ్ చేయడం ద్వారా నెటిజన్స్ అలా నోరు వెళ్లబెట్టి చూస్తూనే ఉన్నారు. సౌత్ లో కూడా ఈ అమ్మడు ముందు ముందు సినిమాలు చేసే అవకాశాలు ఉన్నాయి. ఈ యానిమల్ బ్యూటీ త్వరలో రాబోతున్న యానిమల్ పార్క్ లో కూడా నటించాలని అభిమానులతో పాటు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. మరి దర్శకుడు సందీప్ వంగ ఎలాంటి నిర్ణయాన్ని తీసుకుంటాడు అనేది చూడాలి.

## అనంత్ అంబానీ ఏసీ గాలి పీలిస్తే ఏమవుతుంది?



"డబ్బు స్టామినా సరిపోదు.. మెంటల్ స్టామినా చాలా ముఖ్యం.. ప్రతి కుటుంబంలో ఎమోషన్స్ ఉంటాయి. కానీ వాటిని తట్టుకుని నిలబడినవాడే గొప్పవాడు" అని విశ్లేషిస్తున్నారు లైఫ్ స్టైల్ కోచ్ లు . చిన్న సమస్యలకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అలాంటిది అనంత్ అంబానీ తన అధిక బరువు, రూపం విషయంలో ఎంతటి ఘోరమైన ట్రోల్స్ ని ఎదుర్కొన్నాడు? అతడిలో మెంటల్ స్టామినా ఎంతో గొప్పది. తనలో కేవలం పాజిటివిటీ మాత్రమే ఉంది.." అని విశ్లేషిస్తున్నారు ప్రముఖ జీవనశైలి కోచ్‌లు. కొన్ని లక్షల కోట్లు ఉన్న అనంత్ అంబానీకీ ..ఏసీ గాలి తగలకూడదు.. అది అతడి ఆస్తమాను ఎంతో పెంచుతుంది. అతడి అనారోగ్య సమస్య గురించి తెలిసి కూడా రాధికా మర్చంట్ అతడిని పెళ్లాడింది. తనకు ఇంత పెద్ద సమస్య ఉన్నా కానీ అనంత్ మెంటల్ స్టామినా గొప్పది గనుక తట్టుకోగలిగాడు. అతడిని ట్రోల్ చేసి జోకులు వేసి కామెంట్లు చేసినా అన్నిటినీ తట్టుకోగలిగాడు. అతడిలో ఏ కోణంలో చూసినా కేవలం పాజిటివిటీనే కనిపిస్తుంది. రాధిక అతడిని ప్రేమించి పెళ్లాడింది. అతడి చేయి పట్టుకుని జీవితాన్ని ముందుకు నడిపిస్తోంది. రాధిక మర్చంట్ కు వందల కోట్ల ఆస్తులు ఉన్నా కానీ, అనంత్ ని పెళ్లాడాలనే నిర్ణయం వెనక ప్రేమ ఉందని నిరూపణ అయిందని విశ్లేషిస్తున్నారు. తన తండ్రి ఎంత బిజీగా ఉన్నా కుటుంబానికి అవసరమైన సమయం కేటాయిస్తారని, అనంత్ అంబానీ ప్రీవెడ్డింగ్ వేడుకలో చెబుతున్నప్పుడు ముఖేష్ అంబానీ కంట కన్నీళ్లు అందరినీ కదిలించాయి. అనంత్- రాధిక జీవితం బావుండాలని జీవన శైలి కోచ్ లతో పాటు ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. అనంత్ అంబానీకి అరుదైన అనారోగ్య సమస్య కారణంగా అధిక బరువు పెరిగాడు. అతడు దాదాపు 206 కేజీల నుంచి 100 కేజీల బరువు తగ్గాడు. అనంతరం తన స్నేహితురాలు రాధికను పెళ్లాడాడు.

## కోర్టులో ప్రశ్నలు భరించలేక.. అత్యాచార బాధితులపై నటి వ్యాఖ్య



80శాతం మంది అత్యాచార బాధితులు తమకు న్యాయం జరుగుతుందన్న నమ్మకం లేక, సంవత్సరాల పాటు న్యాయం కోసం న్యాయస్థానాల చుట్టూ తిరగలేక, తమ సమస్యను బయటికి చెప్పుకుంటే సమాజం నుంచి ఎదురయ్యే దురవస్థల్ని భరించలేక ఆ విషయంలో బయటపడటం లేదని అన్నారు నటి పాయల్ ఘోష్. బెంగాళీ నటి పాయల్ పరిచయం అవసరం లేదు. ఎన్టీఆర్ సరసన ఊసరవెల్లి, మంచు మనోజ్ సరసన ప్రయాణం చిత్రాలలో నటించిన పాయల్ అటుపై బాలీవుడ్ కి మాత్రమే పరిమితం అయ్యారు. కానీ ఇప్పుడు అక్కడ కూడా కెరీర్ జీరో అయిపోయింది. కొన్నేళ్లుగా అవకాశాల్లేక ఇబ్బందుల్లో ఉంది. నాలుగేళ్ల క్రితం మీటూ ఉద్యమ సమయంలో ప్రముఖ దర్శకుడు అనురాగ్ కశ్యప్ తనపై అత్యాచారం చేసాడని పాయల్ ఘోష్ తీవ్రంగా ఆరోపించిన సంగతి తెలిసిందే. క్రికెటర్ ఇర్ఫాన్ పటాన్ తో ఐదేళ్ల పాటు నిండా ప్రేమలో మునిగానని, కానీ బ్రేకప్ అయిందని పాయల్ వెల్లడించింది. గౌతమ్ గంభీర్ తనకు మెసేజ్ లు పంపేవాడని కూడా వెల్లడించింది. ప్రముఖ దర్శకుడు అనురాగ్ కశ్యప్ తనను రేలి చేసిన విషయాన్ని ప్రస్థావిస్తూ.. నిదుర మాత్రలు మింగనిదే కంటికి కునుకుపట్టనే పట్టదని పాయల్ ఘోష్ ఇటీవలి ఇన్ స్టా పోస్ట్ లో వెల్లడించింది.


**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**

**TELTEL12273** Website : www.telanganamuchatlu.in "Mail I'd: telanganamuchatlu.in@gmail.com